

# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక







సంపుటి: 3 సంచిక: 290 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు గురువారం, 13 ఆగష్టు 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 290 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR THURSDAY, 13 AUGUST 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI




## రోడ్డున పడి విమర్శలు చేయడం కాదు

దమ్ముంటే అసెంబ్లీకి రండి

డిఎస్సీపై అనుమానాలుంటే చర్చించండి

ఐదేళ్లలో డిఎస్సీ నిర్వహించలేని వారు విమర్శలా

నిరాధార ఆరోపణలతో ఆందోళన చేయడం సరికాదు

వైఎస్ జగన్‌కు హోంమంత్రి అనిత సవాల్

డీఎస్సీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించామని, నియామకాలపై వచ్చిన ఆరోపణలకు సంబంధిత అధికారులు ఆధారాలతో వివరణ ఇచ్చారని పేర్కొన్నారు. అయినప్పటికీ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, సీబీఐ విచారణ జరపాలని వైసీపీ పదేపదే డిమాండ్ చేయడం రాజకీయ ప్రయోజనాల కోసం యువతలో అనుమానాలు సృష్టించే ప్రయత్నమేనన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క డీఎస్సీని కూడా పూర్తి చేయలేని వారు ఇప్పుడు ఉద్యోగాలు పొందిన తర్వాత అక్రమాలు జరిగాయని ఆరోపించడం విడ్డూరంగా ఉంది.



## ప్రతిపక్ష హోదా కోరుకుంటే రాదు

సంఖ్యా బలం ఉంటేనే వస్తుంది

అసెంబ్లీకి రాని ఎమ్మెల్యలే అనర్హతను పరిశీలిస్తున్నాం

అసెంబ్లీ ఆవరణలో 14,15 తేదీల్లో స్వాతంత్ర్య ఉత్సవాలు

ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి

ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరుకాకపోవడమేంటన్నారు. సభకు రాని వారికి వేతనాలు ఇవ్వకూడదని.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరిగి చట్టం తీసుకురావాలని అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు.



## శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం

చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ఉపేక్షించరాదు శాంతిభద్రతలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి: చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులను పరిశీలించి చర్యలకు ఉపక్రమించాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై సచివాలయం నుంచి ముఖ్యమంత్రి బుధవారంఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. హై లెవల్ మీటింగ్‌కు డీజీపీ నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకూ రాష్ట్రవ్యాప్తంగా పోలీసు అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో హోం మంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వర్చువల్‌గా రేంజ్ ఐజీలు, డీఐజీలు, జిల్లాల ఎస్పీలు, డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు హాజరయ్యారు. మొత్తం 12 వందలకు పైగా పోలీసు స్టేషన్ల నుంచి ఎస్‌హెచ్‌ఓలు సహా, వివిధ ప్రాంతాల నుంచి వర్చువల్‌గా ఈ సమావేశంలో 1650 మంది అధికారులు పాల్గొన్నారు. శాంతి భద్రతలు, మహిళలు, చిన్నారులపై నేరాల నియంత్రణ, సైబర్ క్రైమ్, బ్లేడ్, గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట, సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాల కట్టడిపై పోలీసులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఏపీవ్యాప్తంగా పోలీసు స్టేషన్ల పనితీరుపై క్షేత్రస్థాయిలో ఎస్‌హెచ్‌ఓలు, ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.



## టాటా సన్స్ ఛైర్మన్ రాజీనామా

ఆరు నెలల ముందే తప్పుకున్న చంద్రశేఖరన్



## అసెంబ్లీ సమావేశాలకు వైసిపి దూరం

మండలి సమావేశాలకు మాత్రం వస్తాం

పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ సమావేశం

ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్న బొత్స



## డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

మిలర్ల బ్లాక్‌మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం

డిఫాలర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి

పౌరసరఫరాల శాఖ సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఛైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మీరు మారిపోయారు...మోడీతో ఖర్గే

### సుప్రియా సూలె కూతరు వివాహ రిసిప్షన్‌లో సరదా సన్నివేశం



న్యూఢిల్లీ:రాజకీయ విభేదాలు పక్కనపెట్టి నేతలు సరదాగా మాట్లాడుకున్న దృశ్యం ఓ వివాహ వేడుకలో కనిపించింది. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మధ్య జరిగిన చిన్నపాటి సంభాషణ నవ్వులు పూయించింది. దిల్లీలో ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే కుమార్తె వివాహ రిసెప్షన్‌లో ఈ సరదా సన్నివేశం చోటుచేసుకుంది. రిసెప్షన్‌కు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ, ఖర్గే తదితరులు హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వద్దకు వెళ్లి కరచాలనం చేశారు. అనంతరం ప్రియాంకను పలకరించిన మోదీ.. ప్రియాంకా జీ ఎలా ఉన్నారు? అని అడగగా.. బాగున్నాను... మీరెలా ఉన్నారు? అంటూ ఆమె బదులిచ్చారు. నేను అలాగే ఉన్నాను అని మోదీ నవ్వుతూ అన్నారు. వెంటనే అక్కడే ఉన్న ఖర్గే కల్పించుకుని.. 'అలా ఏమీ లేదు మీరు కొంచెం మారిపోయారు' అంటూ సరదాగా చమత్కరించారు. దీంతో మోదీ నవ్వుతూ ఖర్గే భుజంపై తట్టారు. ఇద్దరూ సరదాగా చేతులు కలుపుతూ నవ్వుకున్నారు. సుప్రియా సూలే కుమార్తె రేవతి వివాహం నాగ్‌పూర్‌కు చెందిన పారిశ్రామికవేత్త సరంగ్ లఖానీతో జూన్‌లో ముంబైలో జరిగింది. ఢిల్లీలోని 6, జనపథ్‌లో సోమవారం రాత్రి ఘనంగా రిసెప్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖ నేతలు హాజరయ్యారు.






## కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ ఆమోదం

రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ కేరళ శాసనసభ 2024లో తీర్మానం చేసింది. మలయాళంలో రాష్ట్రాన్ని సాధారణంగా 'కేరళం'గా పిలుస్తుండగా, రాజ్యాంగంలోని అధికారిక పేరు మాత్రం 'కేరళ' అనే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మలయాళ స్థానిక ఉచ్ఛారణకు అనుగుణంగా అధికారిక పేరును మార్చాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.



## రాజకీయ కక్షల కోసం సామాన్యుడిని చంపేస్తారా

నేత కార్మికుడి హత్య దుర్మార్గపు చర్య

కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలి

అసలు హంతకులను పట్టుకుని శిక్షించాలి

వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన కెటిఆర్



## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ: గత రెండు రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతూ పోతున్నాయి. వరుసగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. శ్రావణమాసం కావడంతో ధరలు పెరగడంపై మహిళలు పెదవి విరుస్తున్నారు. బుధవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 1,040 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 950 రూపాయలు..18 క్యారెట్ల బంగారంపై 770 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 11 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,54,860 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,41,950 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,16,140 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

భారత్ ప్రతినిధి

గురువారం, 13 ఆగష్టు 2026

# రాజకీయ కక్షల కోసం సామాన్యుడిని చంపేస్తారా



రాజన్నసిరిసిల్ల:సిరిసిల్లలో హత్యకు గురైన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. వెంకటేశం మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేటీఆర్ ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీనిచ్చారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ చిన్నారి పేరు ప్రసన్న. ఐదో తరగతి చదువుతోంది. క్షుద్ర రాజకీయాలు, చిల్లర రాజకీయాల వల్ల ఈ పాప తండ్రిని కోల్పోయింది. ఎందుకు ఆమె తండ్రి చనిపోయాడు.. ఏదైనా చేసి రాజకీయ లబ్ధి పొందాలే. అవసరమైతే మనుషుల ప్రాణాలు తీసైనా సరే.. చంపేసి అయినా సరే రాజకీయంగా బద్నాం చేయాలే.. అనే ఒకే ఒక చిల్లర ప్రయత్నంలోవెంగళ వెంకటేశం మన మధ్యలో లేకుండా పోయారు. వాళ్ల భార్య, పాప, తల్లిని అనాథలను చేసి ఆయన పోయారు. రాష్ట్ర రాజకీయాల్లో 20 ఏండ్లుగా నేను కూడా ఉన్నా. ఇంకా చాలా పెద్దలు ఇక్కడ సీనియర్లు కూడా ఉన్నారు. నేను ఎన్నడూ ఇంత దిగజారుడు రాజకీయం, ఇంత దరిద్రపుగొట్టు రాజకీయం జీవితంలో కూడా చూడలేదన్నారు. మా నాన్న రాలేదు..మూడు రోజులు నేను తినలేదు అని ఆ పాప ఏడుస్తూ చెప్తుంటే మనస్సున్న మనిషి కళ్లల్లో నీళ్లు తిరగక మానవు. గుండె ద్రవించక మానదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని రాజకీయంగా ఎదుర్కోవాలి అనుకుంటే ఎన్నికల్లో తలపడొచ్చు? లేదా నాయకులతో విమర్శలు చేయొచ్చు. మీరు ఇప్పటికే చేస్తున్నట్టుగా కేసులుపెట్టొచ్చు.. వేధించొచ్చు. కానీ మధ్యలో సామాన్యులను సమిధలుగా చేసి, బలిపశువులను చేసి వాళ్ల జీవితాలను ఆగం చేస్తే ఏమొస్తదని కాంగ్రెస్ పార్టీ నాయకులను అడుగుతున్నా. చనిపోయింది వెంకటేశం.. అరెస్ట్ చేసింది చోటామోటా కాంగ్రెస్ నాయకులను. కానీ ఆ చోటమోటా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం పాత్రదారులు మాత్రమే. అసలు సూత్రదారులు పెద్దవాళ్లు వెనకాల ఉన్నరు.. తప్పించుకున్నారు. కానీ మేం వదిలిపెట్టం. వెంకటేశం భార్య మమ్మల్ని అడిగింది. అన్నా న్యాయం జరిగేదాకా మాతో ఉండండి అని అడిగింది. ఇల్లుతో ఇబ్బందికరంగా ఉంది. కొత్త ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుల దగ్గరకుపోతే దాని కోసం నెలరోజులుగా తిప్పించుకుని ఇవాళ ఈ పరిస్థితి తెచ్చారని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే నేనిప్పుడే కలెక్టర్‌తో మాట్లాడి చెప్పిన.. మీరు ఇల్లు ఇస్తరా.. ఇవ్వండి లేదా మా పార్టీ తరపున మేం ఇల్లు కట్టిస్తమనిచెప్పినం. ఇప్పుడు ఆ పాపకు 11 ఏండ్లు. ఆమె పేరు మీద రూ.3 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినం. ఆమె 18 ఏండ్లు నిండి మేజర్ అయిన తర్వాత మెచ్యూర్ అయ్యేలా డిపాజిట్ కూడా చేశాం. ఆ పాప పదోతరగతి దాకా నేనే చదివిపిస్తానని చెప్పా. చంపి ఆత్మహత్యగా చిత్రీకరించాలనేచిల్లర ప్రయత్నం స్థానిక సిరిసిల్ల కాంగ్రెస్ నాయకత్వం చేసిందో ఇదిఎన్నటికీ కూడా క్షమించరాని నేరం. సభ్య సమాజం కూడా అసహ్యించుకునే దుర్మార్గమైన పరిస్థితని అన్నారు. దయచేసి ఈ కుటుంబానికి న్యాయంచేయాలని పోలీస్ అధికారులను కోరుతున్నానని అన్నారు. ప్రజాప్రతినిధిగా డిమాండ్ చేస్తున్నా.

వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు.

# కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ ఆమోదం



న్యూఢిల్లీ: కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా కేరళంగా మార్చే ప్రక్రియలో మరో కీలక అడుగు పడింది. కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ బిల్లు ఆమోదం పొందింది. 'కేరళ బిల్లు-2026'ను లోక్‌సభ మంగళవారం ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించింది. రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ కేరళ శాసనసభ 2024లో తీర్మానం చేసింది. మలయాళంలో రాష్టాన్ని సాధారణంగా 'కేరళం'గా పిలుస్తుండగా, రాజ్యాంగంలోని అధికారిక పేరు మాత్రం 'కేరళ' అనే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మలయాళ స్థానిక ఉచ్చారణకు అనుగుణంగా అధికారిక పేరును మార్చాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం 2026 ఫిబ్రవరిలో ఆమోదం తెలిపింది. అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ప్రకారం అవసరమైన పక్రియను పూర్తి చేస్తూ పేరు మార్పు బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకువచ్చారు. రెండు సభల్లోనూ బిల్లు ఆమోదం పొందడంతో, తదుపరి రాజ్యాంగపరమైన పక్రియ పూర్తయిన తర్వాత రాష్ట్రం అధికారిక పేరు 'కేరళం'గా

మారనుంది. ఇందుకోసం రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో రాష్ట్రం పేరును సవరించాల్సి ఉంటుంది.ం

## అసెంబ్లీ సమావేశాలకు వైసిపి దూరం

అమరావతి: అసెంబ్లీ సమావేశాలకు ఈసారి కూడా హాజరుకాకూడదని వైసీపీ నిర్ణయం తీసుకుంది. అయితే శాసనమండలి సమావేశాలకు మాత్రం హాజరు కావాలని నిర్ణయించింది. వైసీపీ శాసనసభాపక్ష సమావేశంలో శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌గా తూమాటి మాధవరావును ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీలో వైసీపీకి తగిన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంపై ఆ పార్టీ మొదటి నుంచి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మరోసారి స్పందించారు. అసెంబ్లీలో ప్రస్తుతం రెండు పక్షాలే ఉన్నాయని, మూడో పక్షం లేదని ఆయన వ్యాఖ్యానించారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చట్టసభలో గళం విప్పాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చట్టసభ్యులకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసనసభా పక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. ప్రజా సమస్యలపై పోరాటానికి సభ్యులు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం సమావేశ వివరాలను వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మీడియాకు తెలియజేశారు.. డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా పేరుతో మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని బొత్స సత్యనారాయణ అన్నారు. డీఎస్సీ అక్రమాలపై ఆధారాలున్నా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు ఈ అంశంపై పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వాన్ని చట్టసభలో నిలదీస్తామని తెలిపారు.

# రోడ్డున పడి విమర్శలు చేయడం కాదు



అమరావతి:మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న జగన్ ధైర్యముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ఏపీ హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. అసెంబ్లీలో అన్ని అంశాలను చర్చించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో 'అధ్యక్షా' అనే అవకాశం కూడా వైకాపా ఎమ్మెల్యేలకు జగన్ ఇవ్వట్లేదని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని జగన్.. ఇప్పుడు నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజల్లో ఆందోళన సృష్టిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీకి రాకుండా బయట ఆరోపణలు చేయడమేంటని వైసీపీని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం అనంతరం వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడంపై స్పందిస్తూ.. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలకు శాసనసభలో తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించే బాధ్యత ఉందన్నారు. గతంలో శాసనమండలిని రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్న జగన్‌మోహన్‌రెడ్డి.. ఇప్పుడు అదే మండలికి తమ పార్టీ ప్రతినిధులను పంపుతున్నారు. మరోవైపు ప్రజలు ఎన్నుకున్న వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరుకాకపోవడం సమంజసం కాదని అన్నారు. ఎమ్మెల్యేగా గెలవడం ఎంత గొప్ప బాధ్యతో.. నియోజకవర్గ ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. జగన్‌తో పాటు గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలకు కూడా సభలో ప్రజల తరపున మాట్లాడే అవకాశం ఉండాలని అన్నారు.

ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని హోంమంత్రి స్పష్టం చేశారు. రోడ్లపై ఆరోపణలు చేయడం కాదు. జగన్‌మోహన్‌రెడ్డికి ధైర్యముంటే అసెంబ్లీకి రావాలి. వారి దగ్గర ఉన్న ఆధారాలను సభ ముందు ఉంచాలి. ప్రతి అంశంపై చర్చించి సమాధానం చెప్పేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. అసెంబ్లీ కంటే గొప్ప ప్రజాస్వామ్య వేదిక మరొకటి లేదని పేర్కొన్నారు. మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను హోంమంత్రి ఖండించారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో మెగా డీఎస్సీని పూర్తి చేయలేకపోయిందని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీకి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. డీఎస్సీ పక్రియను పారదర్శకంగా నిర్వహించామని, నియామకాలపై వచ్చిన ఆరోపణలకు సంబంధిత అధికారులు ఆధారాలతో వివరణ ఇచ్చారని పేర్కొన్నారు. అయినప్పటికీ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, సీబీఐ విచారణ జరపాలని వైసీపీ పదేపదే డిమాండ్ చేయడం రాజకీయ ప్రయోజనాల కోసం యువతలో అనుమానాలు సృష్టించే ప్రయత్నమేనన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క డీఎస్సీని కూడా పూర్తి చేయలేని వారు ఇప్పుడు ఉద్యోగాలు పొందిన తర్వాత అక్రమాలు జరిగాయని ఆరోపించడం విడ్డూరంగా ఉంది. మీ దగ్గర ఆధారాలు ఉంటే అసెంబ్లీకి వచ్చి చూపించండి. ప్రతి అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మెగా డీఎస్సీ నియామకాలన్నీ అక్రమమంటూ ఆరోపణలు చేయడం ద్వారా ప్రభుత్వం మీదనే కాకుండా, కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల ప్రతిభపై కూడా అనుమానాలు కలిగిస్తున్నారని అనిత పేర్కొన్నారు. ఐదేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ.. కుటుంబాలకు దూరంగా ఉండి కోచింగ్ తీసుకుని, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఎంతోమంది అభ్యర్థులు కష్టపడి ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన యువత ఇప్పుడు తమ భవిష్యత్తుపై భరోసాతో ముందుకు వెళ్తున్నారు. మొత్తం డీఎస్సీ నియామకాలే అక్రమమని మాట్లాడితే వారి కష్టాన్ని, ప్రతిభను, వారి కుటుంబాల ఆనందాన్ని అవమానించినట్లే కాదా? రాజకీయాల కోసం యువత మనోభావాలతో ఆడుకోవద్దు. నిందలు వేయడం, అలజడి సృష్టించడం కాకుండా జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా చర్చించాలి. ప్రజలకు వాస్తవాలు తెలుసు. ప్రభుత్వం ప్రతి అంశంపై సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో హోంమంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 65 వినతులను స్వీకరించారు. ఒక్కొక్కరి సమస్యను అడిగి తెలుసుకుని, పరిష్కారం సాధ్యమైన అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రతిరోజూ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వినతులు స్వీకరిస్తున్నారని హోంమంత్రి తెలిపారు. వినతి తీసుకోవడంతోనే బాధ్యత పూర్తయినట్లు కాదని, సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ బాధితులకు సాధ్యమైనంత త్వరగా న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్ వ్యవహారంలో డబ్బులు కోల్పోయామని పేర్కొంటూ పలువురు బాధితులు హోంమంత్రిని కలిసి తమ సమస్యను వివరించారు. ఈ వ్యవహారంలో దాదాపు 200 మంది బాధితులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని అనిత తెలిపారు. బాధితుల ఫిర్యాదులపై ప్రభుత్వం స్పందించిందని, వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు డీసీపీ తిరుమలేశ్వరరెడ్డి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బాధితుల ఫిర్యాదులను పరిశీలించి, దర్యాప్తులో వెల్లడయ్యే అంశాల ఆధారంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

# తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి

### ఇళ్ల కేటాయింపులో రాష్టానికి ప్రాధాన్యం ఇవ్వండి
### కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు పొంగులేటి వినతి



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద తెలంగాణ రాష్టానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి . రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్ 2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బ్జడెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్టానికి వచ్చి ఖఓంజ-ఉ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా

'ఆవాస్ ప్లస్?2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ పేరుకుపోయినందున, ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. ఇకపోతే కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాల్సిందిగా పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, అది చారిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు.

# డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు



హైదరాబాద్:సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశిరచారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## బీచ్‌శాండ్ మినరల్స్‌కు మరింత ప్రాధాన్యం

**అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీతో సిఎం చంద్రబాబు**

అమరావతి: బీచ్‌శాండ్ మినరల్స్‌కు మరింత ప్రాధాన్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశ, రాష్ట్రాభివృద్ధికి ఉపకరించేలా రేర్ ఎర్త్ మినరల్స్ అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ ఎండీ కరణ్ అదానీ నేతృత్వంలోని బృందంతో సీఎం చంద్రబాబు బుధవారం రాష్ట్ర సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి రాకుండా రాష్ట్రంలోనే విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యమివ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో రూ.16 వేల కోట్ల పెట్టుబడితో అదానీ గ్రూప్ టైటానియం ఎ÷-లాంట్‌ను ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు.

బీచ్ శాండ్ మైనింగ్ ద్వారా ఏయే ఉత్పత్తులు వస్తాయో.. వాటిని ఏయే రంగాల్లో వినియోగిస్తారని సీఎం చంద్రబాబు ఆదానీ సంస్థ ప్రతినిధులను అడిగారు. వాటికి ఉన్న డిమాండ్ ఆధారంగా ఆయా అంశాల గురించి అదానీ ప్రతినిధుల బృందం సీఎంకు వివరించింది.

## ఎపి చేపట్టిన పన్నుల సంస్కరణలు భేష్

**సిఎం చంద్రబాబుతో జిఎస్టీ కౌన్సిల్ అధికారుల భేటీ**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పన్నుల శాఖ సంస్కరణలను జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ అధికారులు ప్రశంసించారు. దేశానికే ఆదర్శంగా ఏపీ ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన ఉందని వ్యాఖ్యానించారు. ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన నమూనా అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ సీనియర్ అధికారులు బుధవారం సమావేశమయ్యారు. ఏపీసీటీడీలో ఏఐ ఆధారిత రిటర్నుల పరిశీలన, ఆడిట్, తనిఖీలను అధికారులు పరిశీలించారు. ఏఐ ఆధారిత న్యాయ కేసుల నిర్వహణ, దర్యాప్తు విధానాలను పరిశీలించారు. ఏఐ డ్యాష్‌బోర్డులు, జీఎస్టీ డేటాతో రియల్‌టైమ్ జీఎస్‌డీపీ విశ్లేషణపై అధికారులు అధ్యయనం చేశారు. జీఎస్టీ సువిధ కేంద్రాన్ని సందర్శించి పన్ను చెల్లింపుదారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఏఐ ఆధారిత సాంకేతిక ఆవిష్కరణల్లో ఏపీ వాణిజ్య పన్నుల శాఖ పనితీరుపై అధికారులు ప్రశంసల వర్షం కురిపించారు. కేందప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరించిన నమూనాగా ఏపీ ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన ఉందని కొనియాడారు. ఏఐతో పన్నుల పక్రియలు వేగవంతం అవుతాయని వెల్లడించారు. ÷-యాపార నిర్వహణ మరింత సులభతరం అవుతుందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ఆదాయం పెంపుతో పాటు దేశ ఆదాయాల పెరుగుదలకు ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన దోహదం చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఏఐ పన్నుల పరిపాలన విస్తరణకు జీఎస్టీఎన్(ఉ÷ఓౖ) డేటా, సిస్టమ్ ఇంటిగ్రేషన్‌పై కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రంతో డేటా పంచుకునే విధానంలో కేందప్రభుత్వం సహకరించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## సీడ్ యాక్సెస్ రోడ్డు...స్టీల్ బ్రిడ్జిలు రెడీ నేడు ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

అమరావతి: అమరావతిలోని సీడ్ యాక్సిస్ రోడ్డు, రెండు స్టీల్ బ్రిడ్జిలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ప్రారంభించనున్నారు. అమరావతిలో కీలకమైన 9 లేన్ల రహదారిగా సీడ్ యాక్సిస్ రోడ్డును ప్రభుత్వం నిర్మిస్తుంది. ఈ రోడ్డుకు బిఆర్‌టిఎస్ సెంట్రల్‌తో పాటు ఇరువైపులా 11 మీటర్ల వెడల్పుతో సర్వీస్ రోడ్లను నిర్మించనుంది. అమరావతిలో ఉత్తరం నుంచి దక్షిణానికి వెళ్లే ఎన్1 నుంచి ఎన్17 రోడ్లన్నీ సీడ్ యాక్సిస్ రోడ్డుకు అనుసంధానం చేయనుంది. దొండపాడు నుంచి తాడేపల్లి వరకు ఎన్‌హెచ్-16కు సీడ్ యాక్సిస్ రోడ్డు అనుసంధానం కానుంది. ఈ రోడ్డు 21.77 కిలోమీటర్ల మొత్తం పొడవు ఉంది. మూడు దశల్లో ఈ రోడ్డును ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంది. ఫేజ్-1లో దొండపాడు నుంచి వెంకటపాలెం మంతెన ఆశ్రమం వరకు 14.35 కిలోమీటర్ల వరకు ఈ రోడ్డును నిర్మించనుంది. ఫేజ్-2లో వెంకటపాలెం నుంచి ఉండవల్లి పాత జాతీయ రహదారి వరకు 3.92 కిలోమీటర్లకు ఈ రోడ్డును విస్తరించనుంది. ఫేజ్-2లో రెండు స్టీల్ బ్రిడ్జిల నిర్మాణాలను ఏపీ సర్కార్ పూర్తి చేయనుంది. ఫేజ్-3లో 3.50 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనుంది. ఉండవల్లిలో బకింగ్‌హామ్ కెనాల్‌పై 110 మీటర్ల స్టీల్ బ్రిడ్జిని ఏర్పాటు చేయనుంది. కొండవీటి వాగు, గుంటూరు ఛానల్‌పై 280 మీటర్ల స్టీల్ బ్రిడ్జిని ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంది. అమరావతి రహదారి అనుసంధానంలో సీడ్ యాక్సిస్ రోడ్డు కీలకంగా మారనుంది.

## విద్యార్థుల ఆందోళనలపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధం

**లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అమిత్ షా లేఖ**

న్యూఢిల్లీ:దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పరీక్ష వివాదం, అనంతర విద్యార్థుల ఆందోళనలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఆయన ఒక అధికారిక లేఖ రాశారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే ప్రభుత్వం తరఫున నీట్ అంశంపై చర్చకు అంగీకారం తెలిపారని అమిత్ షా తన లేఖలో గుర్తుచేశారు. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని తీవ్రంగా ఎత్తిచూపడానికి ముందే, ప్రస్తుత సమావేశాల్లోనే 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు, 2026' పై సుదీర్ఘ చర్చ జరిగిందని లేఖలో హోం మంత్రి ప్రస్తావించారు. అయితే ఆ సమయంలో ప్రతిపక్షానికి చెందిన ఏ ఎంపీ కూడా నీట్ పరీక్షల గురించి మాట్లాడలేదని, అయినప్పటికీ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మరొకసారి ఈ అంశంపై చర్చించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. నా విజ్ఞప్తి ఏమిటంటే... మీరు విపక్షాలతో చర్చించి, పరస్పర అంగీకారంతో నేటి నుంచి ఎంత సమయం, ఎన్ని గంటలు సరిపోతాయని భావిస్తే అంత సమయం కేటాయించాల్సిందిగా కోరుతున్నాను. కేటాయించిన ఆ సమయంలో నేను సభలో స్వయంగా ఉండి, ఈ అంశంపై చర్చలో పాల్గొనడానికి, విపక్షాల ప్రశ్నలన్నింటికీ సమాధానమివ్వడానికి సిద్ధంగా ఉన్నాను.' అని అమిత్ షా తన లేఖలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలు, సంభాషణల ద్వారానే పరిష్కారాలు లభిస్తాయి.. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య వ్యవస్థలపై తనకు అపారమైన విశ్వాసం ఉంది.. అలాగే ఈ సభ చర్చలు, సంభాషణల కోసమే ఉందనేది నా నమ్మకమని అమిత్ షా తన లేఖలో రాశారు. కాబట్టి, విపక్ష నాయకులతో చర్చించి, ఈ ముఖ్యమైన విషయంపై మంచి వాతావరణంలో చర్చ జరిగేలా చూడాలని కోరుతున్నానని అమిత్ షా పేర్కొన్నారు. తద్వారా ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాలకు చెందిన గౌరవనీయ సభ్యులందరూ తమ అమూల్యమైన అభిప్రాయాలను, ఆలోచనలను సభకు సమర్పించే అవకాశం కలుగుతుందని అమిత్ షా చెప్పారు.




## ప్రారంభానికి సీడ్ యాక్సెస్ రోడ్ సిద్ధం

**గుంటూరు, 12 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** సీడ్ యాక్సెస్ రోడ్, స్టీల్ బ్రిడ్జిలు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారథి పరిశీలించారు. స్టీల్ బ్రిడ్జి, సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు అనంతరం అచ్చట ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం శాసనసభ్యులనివాసగృహ సముదాయాలను ముఖ్య మంత్రి పరిశీలిస్తారు. పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాట్లు, పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపులపై ప్రణాళికలు రూపొందించి, సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సి.ఆర్.డి.ఏ అదనపు కమిషనర్ కొల్లాబత్తుల కార్తీక్, తెనాలి రెవిన్యూ డివి జనల్ అధికారి కె.శ్రీరమణి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, ఎం.టి.ఎం.సి కమి షనర్ అలీం భాషా, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, అదనపు ఎస్పీ రవి కుమార్, జిల్లా పంచాయతీ అధికారి బి.వి.నాగ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవయువ దానం వల్ల ఎనిమిది మందికి పునర్జన్మ

### రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రతి ఒక్కరూ అపోహాలు తొలగించుకుని జీవన్ ధాన్ పథకంలో నమోదు కావాలని పిలుపు



**గుంటూరు, 12 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఒక వ్యక్తి మరణాంతరం అవయువ దానం చేయడం వల్ల మరో ఎనిమిది మందికి పునర్జన్మ ను ఇవ్వొచ్చు అని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ అపోహాలు తొలగించుకుని జీవన్ ధాన్ పథకంలో నమోదు కావాలని పిలుపునిచ్చారు. బుధవారం భారతీయ విద్యా భవన్ నందు అంతర్జాతీయ అవయవ దాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గారు ప్రసంగిస్తూ తాను మంత్రిగా ప్రమాణస్వీకారం చేసేనాటికి రాష్ట్రంలో 41 మంది బ్రెయిన్ డేడ్ కి గురి అవగా వారి కుటుంబ సభ్యులు అవయవదానానికి అంగీకరించగా వారి ద్వారా 166 మందికి ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ నిర్వహించి ఉన్నారని, 20 25 సంవత్సరంతానికి 93 మంది అవయవ దానం చేయగా తద్వారా 363 మందికి పునర్జన్మ ను ప్రసాదించగలిగారని తెలిపారు. బ్రెయిన్ డెడ్ కి గురై, అవయవ దానం చేసిన వారి అంత్యక్రియలకు రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాలతో జిల్లా ఉన్నతాధికారులు హాజరై వారికి నివాళి అర్పించుచున్నారని, దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన సైనికులు ఎంత గొప్పవారో అదేవిధంగా అవయవదానం చేసిన వారు కూడా అంతగొప్ప వారిని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని, రెడ్




క్రాస్ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు తో పాటు అవయవదాన అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. రక్తదానం, నేత్రదానం, అవయవదానం పై రాష్ట్ర ప్రజలు చైతన్యం కావాలని తెలిపారు.

ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ కొరకు రాష్ట్రవ్యాప్తంగా 50 ఒక్క వేల మంది వరకు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసి ఉన్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని అవయవదానానికి బ్రెయిన్ డెడ్ ఐన వారి కుటుంబ సభ్యులు ముందుకు రావాలని మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ చైర్మన్ శ్రీ వై డి రామారావు మాట్లాడుతూ మారుతున్న జీవనశైలితో రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది కిడ్నీ, లివర్, గుండె జబ్బులతో బాధ పడుతూ అవయవ మార్పిడి కొరకు జీవన్ దాన్ యాప్ నందు వేలాదిమంది దరఖాస్తు చేసుకుని ఉన్నారని అటువంటి వారి కొరకు




వారి కుటుంబ సభ్యులు అనేకమంది తమ అవయవాలను అందజేసి వారి ప్రాణాలు నిలుపుతూ ఉన్న కూడా ఇంకా వేలాదిమంది ట్రాన్స్ ప్లాంటేషన్ కొరకు ఎదురు చూస్తూ ఉన్నారని, ఇందు నిమిత్తం అవగాహన సదస్సుల ద్వారా ప్రజలను చైతన్యపరచి అవయవ దానం వైపు వారిని ప్రేరేపించుటకు రెడ్ క్రాస్ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రెడ్ క్రాస్ అందజేస్తున్న సమాజ హిత సేవా కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందజేస్తున్నారని వారికి రెడ్ క్రాస్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎల్వీప్రసాద్ కంటి వైద్యశాల వారితో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రెడ్ క్రాస్ కార్నియా సెంటర్స్ ను ఏర్పాటు చేయు నిమిత్తం నేడు మీాఖ చేసుకొనటం ఆనందదాయకమని తెలిపారు.

## పోస్టల్ శాఖ లో రాఖీ పండుగ సందర్భంగా విదేశాల్లోని ఆత్మీయులకు తపాలా శాఖ ప్రత్యేక సేవలు

### పోస్టల్ సూపరింటెండెంట్ యు.యలమందయ్య



**గుంటూరు, 12 ఆగస్టు 2026, భారత్ ప్రతి నిధి న్యూస్ :** అక్కాతమ్ముడు అన్నా చెల్లెళ్ల బంధానికి రాఖీ పండగ ప్రతీకగా నిలు స్తుంది. రాఖీ పౌర్ణమి వేడుకను పురస్కరించు కొని ఉద్యోగం, వ్యాపా రం, చదువు నిమి త్తం విదేశాలలో ఉన్న సోదరులు, బంధువులు, ఆత్మీయులకు రాఖీలు, బహుమతులు మరియు నిబంధనలకు లోబడి అనుమతించబడిన వస్తువులను పంపేందుకు గాను భారత తపాలా శాఖ అంతర్జాతీయ పార్సిల్, ఇంటర్నేషనల్ స్పీడ్ పోస్ట్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఆగస్టు 28 న రాఖీ పౌర్ణమి జరుపుకోనున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలు సమీప బ్రాంచ్ పోస్టాఫీసు ద్వారా కూడా విదేశాలకు రాఖీలు పంపించుటకు 10% రాయితీతో ఇంటర్నేషనల్ స్పీడ్ పోస్ట్ డాక్యుమెంట్ సదుపాయాన్ని భారత తపాలా శాఖ అన్ని తపాలాశాఖ కార్యాలయాల్లో రిటైల్ కస్టమర్లకు కల్పించింది. ప్రైవేటు కొరియర్ ఛార్జీల కంటే తక్కువ ధరలోనే సురక్షిత ప్యాకింగ్‌తో తపాలాశాఖ రాఖీలను బట్వాడా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తద్వారా దూర ప్రాంతాల్లో ఉన్నవారితో సైతం రాఖీ పండుగ సంతోషాన్ని పంచుకోవచ్చని, ఈ సదవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోగలరని గుంటూరు పోస్టల్ సూపరింటెండెంట్ యు. యలమందయ్య తెలియజేశారు.

## గుంటూరు లో అధునాతన "తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్" వాహనాలు పునః ప్రారంభం

**గుంటూరు, 12 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఏ తల్లీ ప్రసవానికి ముందు, ప్రసవం తర్వాత ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం అధునాతన "తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్" వాహనాలను ప్రవేశపెట్టిందని గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.బుధవారం గుంటూరు నగరంలోని జిజిహెచ్ ప్రాంగణంలో గల కానూరి జింఖానా శిశు మరియు స్త్రీ ఆరోగ్య కేంద్రం వద్ద స్థానిక ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మరియు వైద్య బృందంతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ ప్రతిష్టాత్మక తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను జెండా ఊపి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా బాలింతను, నవజాత శిశువును వాహనం ఎక్కించి వారితో ఆత్మీయంగా మాట్లాడి ఇంటికి సాగనంపారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, నేషనల్ హెల్త్ మిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ సర్వీసులను పునరుద్ధరించామని, ప్రసవానంతరం బాలింతలను సురక్షితంగా ఇంటికి చేర్చడంతో పాటు, ప్రసవానికి ముందు చెకప్‌లు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు, మరియు తీవ్ర రక్తహీనతతో ఐరన్/సుక్రోజ్ ఇంజెక్షన్లు అవసరమైన గర్భిణులను ఆస్పత్రికి తీసుకురావడానికి ఈ వాహనాలు ఉపయోగపడతాయని వివరించారు. ఇవి పూర్తిగా బ్రాండ్ న్యూ ఏసీ వాహనాలని, ప్రయాణికుల భద్రత కోసం 6 ఎయిర్ బ్యాగ్‌లు, జీపీఎస్ ట్రాకింగ్, అత్యవసర సమయాల్లో సహాయం కోసం ఎస్ ఓ ఎస్ బటన్, 102 కాల్ సెంటర్ సదుపాయాలతో రూపొందించబడ్డాయని తెలిపారు. గర్భిణులు మరియు బాలింతలు




102 సంఖ్యకు కాల్ చేసి ఉచితంగా ఈ సేవలను పొందవచ్చని పేర్కొన్నారు.. ఏఎన్ఎం లు, పిహెచ్‌ఎసి సిబ్బంది సమన్వయంతో గర్భిణులను ఆసుపత్రికి తీసుకువచ్చి, క్షేమంగా తిరిగి ఇంటికి చేరుస్తారని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా నిన్న ప్రారంభమైన ఈ వినూత్న కార్యక్రమంలో భాగంగా నేడు గుంటూరు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, గుంటూరు జిల్లాకు 18 వాహనాలను కేటాయించి అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించడం మరియు మాతా, శిశు మరణాల రేటును గణనీయంగా తగ్గించడమే 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' సాధనలో ప్రభుత్వ మూల ఉద్దేశమని అన్నారు. కార్యక్రమం అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన "ఆరోగ్యకరదీపిక" పోస్టర్‌ను మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. స్థానిక వైద్య సమస్యలపై పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, స్థానికంగా ఏదైనా సమస్య ఉంటే



తక్షణమే పరిష్కరిస్తామని, వైద్యులు రోగులతో ఆప్యాయంగా మెలగాలని చెబుతూ సంజీవని ప్రజా ఆరోగ్య కార్యక్రమం ద్వారా ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపర్ఇంటెండెంట్ డా. దుర్గాప్రసాద్, డిఎంహెచ్ఓ కే. విజయలక్ష్మి, డిసిహెచ్ఎస్ డా. రంగారావు, గైనకాలజిస్ట్ డా. అరుణ, జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మరియు ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి జన్మదిన వేడుకలు






**గుంటూరు, 12 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రాజకీ యాలలో విలువలతో కూడిన రాజకీయాలు చేసే నాయకుడు మాజీ రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి అని మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం గుంటూరు బృందావన్ గార్డెన్స్ లోని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీం అయోధ్య ఆధ్వర్యం లో అయోధ్య రామిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు, మోదుగుల వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గుంటూరు, కృష్ణా, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో రీజినల్ కోఆర్డినేటర్ గా అయోధ్య రామిరెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం కోసం ప్రతి ఒక్కరు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు, మేకతోటి దయాసాగర్, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు సతీష్ రెడ్డి, శ్యామల రవి కిషోర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు తాడిబోయిన వేణుగోపాల్, ఉపాధ్యక్షులు సిరిబోయిన అవినాష్, సురేంద్ర, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఈ ఆటో తప్పనిసరిగా వెయ్యి ఇళ్ల నుండి చెత్త సేకరించాలి

### జి.ఎం.సి కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు, 12 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు వార్డుల వారీగా కేటాయించిన ఈ-ఆటోలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ, ప్రతి ఈ-ఆటో తప్పనిసరిగా రోజుకు 1000 ఇళ్ల నుండి చెత్తను సేకరించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ప్రజారోగ్య అధికారులను, కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం శ్యామలా నగర్, రాజేంద్ర నగర్, బృందావన్ గార్డెన్స్ ప్రాంతాల్లో ఈ-ఆటోల ద్వారా ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియను కమిషనర్ నేరుగా పరిశీలించి, తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఈ-ఆటోలు తప్పనిసరిగా ఉదయం 6 గంటలకల్లా వార్డ్ లలో ఉండాలని, ప్రతి ఆటోకి షెడ్యూల్ రూట్ మ్యాప్ ఉండాలని స్పష్టం చేశారు. ఆటోలో నిర్దేశిత వెయ్యి కిలోల సామర్థ్యంతో చెత్తను లోడ్ చేయాలన్నారు. వార్డ్ ల్లో కేటాయించిన ఇళ్ల నుండి నూరు శాతం చెత్త సేకరణ జరగాలన్నారు. నగర పరిధిలోని ఖాళీ స్థలాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, రహదారులపై రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ పడి ఉన్న చెట్ల కొమ్మలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. చెత్త తరలింపుకు కేటాయించిన ట్రాక్టర్ లు కూడా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు క్షేత్ర స్థాయిలోనే



ఉండాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో పారదర్శకత కోసం కార్మికులకు తప్పనిసరిగా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) ద్వారానే హాజరు నమోదు చేయాలని స్పష్టం చేశారు. రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో ఇష్టారాజ్యంగా చెత్తను పడేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి 'స్వచ్ఛ యాప్' ద్వారా అపరాధ రుసుం విధించాలని స్పష్టం చేశారు. కళ్యాణ మండపాలు వంటి బల్క్ వేస్ట్ జనరేటర్లు తమ వద్ద ఉత్పత్తయ్యే వ్యర్థాలను జిందాల్ వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్‌కు వారే స్వయంగా తరలించాలని, లేదా వారి ఆవరణలోనే కంపోస్ట్ యూనిట్లను ఏర్పాటు చేసుకుని చెత్తను ప్రాసెస్ చేసుకోవాలని, ఈ మేరకు వారికి తక్షణమే నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నడింపాలెంలో ఆయూష్ వైద్యశాల నిర్మాణంకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి, మెరక చేయడానికి నగరంలోని భవన నిర్మాణ వ్యర్థాలను తరలించడానికి చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఈఈ విష్ణు, డిఈఈ వెంకటరమణ, ఎస్ఎస్ సోమశేఖర్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ హెచ్.డి.ఎస్ సమావేశం



**కొత్తవలస, 12 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** విజయనగరం జిల్లా కొత్తవలస మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ హెచ్ డి ఎస్ సమావేశం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరిగినది. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్ మరియు మండల పరిషత్ అధ్యక్షులు నీలంశెట్టి గోపమ్మ అధ్యక్షతన జరిగింది. 2026 – 27 సంవత్సరానికి హెచ్డి స్ నిధుల కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తవలస వారికి 1,75,000 నిధులు కేటాయించడం జరిగినది. దీని కిగాను ఆసుపత్రిలో మౌలిక వసతులు, రోగులకు ఉత్తమమైన సేవలు అందుటకు గాను పరికరములు మరియు రాత్రి కాపలాదారునకు జీతములు తదితర అవసాలపై తీర్మానము చేసి ఆమోదించటం జరిగినది. ఈ కమిటీకి సభ్యులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ రమణయ్య. మండల డిప్యూటీ తాసిల్దార్ హేమంత్ , వైద్యాధికారులు డాక్టర్ శీతల వర్మ, డాక్టర్ సీత లక్ష్మి పాల్గొన్నారు. ప్రధానంగా పాత పిహెచ్సి భవన నిర్మాణం కొరకు, రాత్రి కాపలాదారు నియామకం కొరకు, ఖాళీగా ఉన్న మూడు ఏఎన్ఎం పోస్టులు నింపడం కొరకు, టీకాలు ఫ్రిడ్జ్ ఇన్వర్టర్ కొనుగోలుకు తదితర అవసరాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగినది. ఈ ప్రతిపాదన కాపీలను జిల్లా కేంద్రమునకు పంపవలసిందిగా అధ్యక్షులు వారు కోరి ఉన్నారు. కమిటీ అధ్యక్షురాలుగా కొత్త భవనం నిర్మాణం కొరకు నా వంతు సహాయ సహకార అందిస్తానని శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి ద్వారా భవన నిర్మాణము త్వరిత గతిగా పూర్తిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందటానికి కృషి చేస్తామని. కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోగులు అధికముగా వస్తారు కావున వారికి చక్కటి వైద్య సేవలు అందించి మంచి పేరు తీసుకురావాలని ఏవైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే మీకు సహాయం చేస్తారని కమిటీ చైర్మన్ మండల అధ్యక్షులు నీలంశెట్టి గోపెమ్మ కోరి ఉన్నారు.

## రేపల్లె సబ్ జైలులో రిమాండ్ ఖైదీ ఆత్మహత్య ప్రయత్నం



**రేపల్లె, 12 ఆగస్టు 2026, భారత ప్రతినిధి న్యూస్ :** సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వి. శ్రీనివాస రావు అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా సంచలనం సృష్టిం చింది. ఒక వృద్ధురాలి హత్య కేసులో శ్రీనివాసరావును పోలీసు లు అరెస్ట్ చేసి రేపల్లె సబ్ జైలుకు రిమాండ్ ఖైదీగా తరలించారు. ఈ క్రమంలో, జైలులోని వంట గదిలో ఉన్న కూర గాయలు కోసే కత్తితో అతను తన గొంతు కోసుకుని ఆత్మహత్య చేసు కోవడానికి ప్రయత్నించాడు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న శ్రీనివాస రావును గమనించిన జైలు సిబ్బంది తక్షణమే స్పందించి, అతడిని రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తెనాలి ప్రభుత్వ వైద్యశాల వైద్యుల సిఫార్సు మేరకు గుంటూరు ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. ఈ ఘటనపై జైలు అధికారులు ఫిర్యాదు మేరకు రేపల్లె పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ అధ్వర్యంలో 'వనం మనం' కార్యక్రమం






**జగ్గంపేట, 12 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఎన్హెచ్ఆర్పిఎఫ్ సీఈవో తూము రామచంద్ర నాయుడు ఆదేశాల మేరకు వనం మనం కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎం.వి రాఘువ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట మండలం ఎంపీడీవో, సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు సబ్ ఇన్స్పెక్టర్ రఘునాధరావు పాల్గొన్నారు. ఎన్హెచ్ఆర్పిఎఫ్ స్టేట్ ఇంచార్జ్ వల్లి ఖాన్, జిల్లా అడిషనల్ సెక్రటరీ కే ప్రసాద్, మండల ప్రెసిడెంట్ కాపువరపు బాబ్జి, సచివాలయం సిబ్బంది, స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిజిహెచ్ లో మోకీలు మార్పిడి ఆపరేషన్లకు "ఉన్నతి "ద్వారా కోటి రూపాయలు







**గుంటూరు, 12 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు సర్వజనఆసుపత్రిలో నిరుపేదలకు ఉచితంగా మోకీలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహించేందుకు కోటి రూపాయల విలువైన ఇంప్లాంట్లు అందుకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉన్నతి ఫౌండేషన్ చైర్మన్, సీనియర్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ జి దుర్గాప్రసాద్ తో డాక్టర్ నరేంద్ర రెడ్డి అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. దశాబ్దం క్రితం జిజిహెచ్ లో ఉచిత మోకీలు మార్పిడి ఆపరేషన్ చేయించుకున్న వారు, వారి కుటుంబ సభ్యులతో బుధవారం జిజిహెచ్ లో గల ఎంసిహెచ్ బ్లాక్ లోని సమావేశ మందిరంలో ముఖాముఖి కార్యక్రమం అత్యంత ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ, అప్పటి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఇచ్చిన స్ఫూర్తితో జిజిహెచ్ లో ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 125 మందికి ఉచితంగా మోకీలు మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఇది తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్వి సుందరాచారి, జిజిహెచ్ సూపరిండెండెంట్ డాక్టర్ జి దురాప్రసాద్ విజ్ఞప్తి మేరకు నిరుపేదల కోసం మరో కోటి రూపాయల విలువైన ఇంప్లాంట్లు, పరికరాలు,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉన్నతి ఫౌండేషన్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. తానే స్వయంగా జిజిహెచ్ కి వచ్చి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తానని ఈ అవకాశం తమకు కలిగిన అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొ న్నారు. దేవాలయం లాంటి ప్రభుత్వ ఆసుపత్రిలో సేవ చేసుకునే భాగ్యం కలగడం గౌరవంగా భావిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో లేనటువంటి మౌలిక సదుపాయాలు మన దగ్గర ఉన్నాయని దీనికి ప్రిన్సిపాల్, సూపరిండెంట్ కృషి మరువలేనిదని డాక్టర్ నరేంద్ర రెడ్డి తెలిపారు. గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్వి సుందరాచారి మాట్లాడుతూ, 125 మందికి మోకీలు మార్పిడి ఆపరేషన్లు జరిగితే ఒక్కరికి కూడా ఇన్ఫెక్షన్ లేకపోవడం సర్జన్ తాలూకా అంకిత భావానికి నిదర్శనమని అన్నారు. ఆపరేషన్లు చేయించుకున్న వారు చేస్తున్న నృత్యాలు, కోలాటాలు చూస్తుంటే చిన్ననాటి ఆనంద క్షణాలు గుర్తుకు వస్తున్నాయని భావోద్వేగానికి గురయ్యారు. జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ జి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, నిరుపేదలకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించేందుకు డా నరేంద్ర రెడ్డి చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. రానున్న రోజుల్లో మోకీలు మార్పిడి ఆపరేషన్లు విజయవంతానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు దశాబ్దం క్రితం జిజిహెచ్ లో ఉచిత మోకీలు మార్పిడి చేయించుకున్న వారు, వారి కుటుంబసభ్యులుతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమం అత్యంత ఆనందోత్సాహాల మధ్య జరిగింది. మోకీళ్ల మార్పిడి చేయించుకున్న వారు వైద్యులతో కలసి నృత్యం కోలాటం వంటి కార్యక్రమాలతో ఆహ్లాదంగా గడిపారు. నిరుపేదలమైన తమకు నొప్పిలేని నడకను ఇచ్చిన డాక్టర్ నరేంద్ర రెడ్డికి, జిజిహెచ్ వైద్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ పి అనిల్ బాబు, ప్రొఫెసర్ లు డాక్టర్ ఎ అజయ్, డాక్టర్ కె శ్రీనివాసరావు, బిఎమ్ఆర్ గ్రూప్స్ చైర్మన్ బూసిరెడ్డి మల్లేశ్వర రెడ్డి, డాక్టర్ బూసిరెడ్డి దీప్తి రెడ్డి, డాక్టర్ బూసిరెడ్డి ఉన్నతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'అంతర్జాతీయ యువజన దినోత్సవం – 2026'







**గుంటూరు, 12 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** యువజన సర్వీసుల శాఖ (స్టెప్), స్వశక్తి గుంటూరు వారి ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ యువజన దినోత్సవమును స్థానిక బ్రాడిపేటలోని బండ్లముడి హనుమయమ్మా మహిళా డిగ్రీ కళాశాల లో జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్తముగా నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ యువజన దినోత్సవము – 2026 "విభిన్న సందర్భాలు, ఉమ్మడి ఆకాంక్షలు" ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువత ఎంతగానో భిన్నమైన జాతీయ మరియు స్థానిక వాస్తవాలను ఎదుర్కొంటున్నప్పటికీ, గౌరవం మరియు సుస్థిర అభివృద్ధి కోసం సార్వత్రిక లక్ష్యాలను ఎలా పంచుకుంటున్నారో తెలియజేస్తుంది. కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం 'హర్ ఘర్ తిరంగా' లో భాగముగా తిరంగా ర్యాలీ ను బండ్లముడి హనుమయమ్మా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులతో కళాశాల నుండి బ్రాడీపేట, 3వ లైన్ వరకు నిర్వహించడం జరిగింది. అనంతరం అతిథులతో స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేయించటం జరిగింది.

**ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గుంటూరు స్టెప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.వి.యన్.సత్య నారాయణ మాట్లాడుతూ** యువత తలుచుకుంటే ఏరకమైన మార్పు నైనా సాధించగలరని, దేశ భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని తెలు పుతూ, వారిలో ఉన్న సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం సమాజ అభివృద్ధికి దోహదపడతాయని తెలియజేసినారు. మరియు నిరు ద్యోగం, అసమానతలు వంటి సమస్యలను ధైర్యంగాఎదుర్కొని ముందుకుసాగాలని కోరారు. మరో ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ఉపాధి అధికారి యం.సి. హెచ్.అభినవ్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత తమ కెరీర్ ను ఏవిధముగా రూపొందించుకోవాలి, అదే విధముగా దానికి యువత చేపట్టవలసిన కృషిని తెలియచేయుచూ, మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని, మీరు కూడా మీ యొక్క సామర్థ్యము తెలుసుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలియజేశారు. పి. శ్రీమన్నారాయణ, మేనేజర్, స్టెప్, స్వశక్తి, గుంటూరు, నాస్కాం మరియు యువజన సర్వీసుల శాఖ సంయుక్తముగా నిర్వహించే ఉచిత డిజిటల్ నైపుణ్య శిక్షణకు యువత ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొనగలరని వివరించారు. ఈ కార్యక్రమములో జి. మల్లీశ్వరీ, యంగ్ ప్రొఫెషనర్, ఈ. హారిక, యంగ్ ప్రొఫెషనల్, జిల్లా ఉపాధి కార్యాలయము, గుంటూరు, డా. కౌసల్య దేవి, ప్రిన్సిపాల్ మరియు బండ్లముడి హనుమయమ్మా మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాధ మాధవి, జూనియర్ అసిస్టెంట్ వి.సాయి సాత్విక్ మరియు స్టెప్ సిబ్బంది, కాలేజి అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించాలి






**చెరుకుపల్లి, 12 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** చెరుకుపల్లి మండల పరిధిలోని తుమ్మలపాలెం, బలుసుల పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎండి. ఫారుక్ అధ్యక్షతన బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ కె.అచ్యుత రాజు డాట్ సెంటర్ కోఆర్డినేటర్ బాపట్ల, డాక్టర్ ఎన్ కామాక్షి ఏ ఆర్ ఎస్ బాపట్ల, డాక్టర్ జి. స్రవంతి సి ఆర్ ఎస్ బాపట్ల శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు గురించి మరియు ప్రత్యామ్నాయ పంటల గురించి వివరించారు. వెదవరి సాగు చేసిన రైతులు విత్తిన 20 రోజులకు బిస్పైరిబాక్ సోడియం 10% SC 100 ml (నామిని గోల్డ్) ఒక ఎకరానికి, వెడల్పాకు కలుపు ఎక్కువగా ఉంటే మెట్సల్ఫ్యూరాన్ మిథైల్ 10% + క్లోరిమురాన్ ఇథైల్ 10% (ఆల్మిక్స్) 8 గ్రాములు/ఒక ఎకరానికి చొప్పున పిచికారి చేసి వెదవరిలో కలుపును నివారించుకోవచ్చుఅని వివరించారు. అలాగే ప్రధానమంత్రి ఫసల భీమా యోజన పథకం క్రింద వరి నాటిన లేదా వెద సాగు చేసిన రైతులు ఆఖరి తేదీ ఆగస్టు 15 వ తారీకు లోగా భీమా చేయించుకోవాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బీడీ రామకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు బి రాజ్ కుమార్, కే ద్రాక్షాయని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ అభ్యుదయ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, 12 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గత వైసీపీ పాలనలో కనీసం రోడ్లకు కూడా నోచుకోని ప్రాంతాల రూపురేఖలు మారుస్తున్నామని, రామిరెడ్డి తోటలో అభివృద్ధికి రాచబాట పరుస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం స్థానిక రామిరెడ్డిపేట, ఇమ్మానియేల్ పేట ప్రాంతాల్లో రూ.1.20 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ నందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ, ప్రజల ఆలోచన మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. అన్ని డివిజన్లలో అభివృద్ధితోపాటు శానిటేషన్ పైనా దృష్టి సారించామని చెప్పారు. రామిరెడ్డి తోట ఇమ్మానుయేల్ పేట ప్రాంతాలలో వరుసపనీరు పడితే బురదమయంగా మారుతాయి అని చెప్పారు శానిటేషన్ మురుగునీటి ప్రవాహం లేక దోమల వ్యాప్తి చెందుతాయని ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు డ్రైన్లు రోడ్ల నిర్మాణంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యార్థులు ఉన్న ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొందన్నారు. తల్లికి వందనం నిధులు జమ కావడంతో విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులకు బెంగ లేకుండా పోయిందని తెలిపారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేస్తున్నారని చెప్పారు. నేడు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నారని, దీని ద్వారా విద్యార్థుల సామర్థ్యాల మదింపు సాధ్యమవుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో విద్యార్థులు పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా పునాదులు వేస్తున్నారన్నారు. తూర్పు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను మోడల్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎక్కడైనా పాఠశాలల్లో ఇబ్బందులు తలెత్తితే వెంటనే తనను సంప్రదించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో కూటమి నాయకులతో కలిసి పర్యటిస్తున్నామని, ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని, గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

## రేపల్లె పురపాలక సంఘం పరిధిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ అవగాహన ర్యాలీ




**రేపల్లె, 12 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు, 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రేపల్లె పురపాలక సంఘం ఆధ్వర్యంలో, పాఠశాల విద్యార్థులతో బుధవారం ఘనంగా అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటా, ప్రతి కార్యాలయంలో జాతీయ జెండాను గౌరవప్రదంగా ఎగురవేయాలని ప్రజల్లో చైతన్యం కల్పించారు. మొక్కలు నాటే కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణ మరియు దేశ నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టత ను, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, విద్యార్థులకు దేశభక్తి మరియు దేశాభివృద్ధిలో వారి పాత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో పట్టణాన్ని స్వచ్ఛంగా, పచ్చదనంతో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ సెక్రటరీలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి : జడ్పీ ఛైర్మన్

**కాకినాడ బ్యూరో, 12 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించబడ్డాయి. జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు విప్పర్తి వేణుగోపాల రావు అధ్యక్షతన 1, 2, 4 మరియు 7వ స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. అలాగే వైస్ ఛైర్ పర్సన్ మరియు చైర్మన్ బుర్రా అనుబాబు అధ్యక్షతన 3వ స్థాయీ సంఘ సమావేశం, మేరుగు పద్మలత అధ్యక్షతన 6వ స్థాయీ సంఘ సమావేశం, మరియు రొంగల పద్మావతి అధ్యక్షతన 5వ స్థాయీ సంఘ సమావేశం వేర్వేరుగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాలకు ఆయా స్థాయీ సంఘాల సభ్యులైన జెడ్పిటిసి సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు, ప్రజాప్రతినిధులు మరియు నాలుగు జిల్లాల వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై, అజెండాలోని ముఖ్యాంశాల పై చర్చించి ఆమోదం తెలిపారు.




**అభివృద్ధి పనులపై సమీక్ష మరియు అధికారులకు దిశానిర్దేశం**
మొదటగా, జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ అభివృద్ధి పథకాల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నీటిపారుదల శాఖ, ఆర్థిక, ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి, రహదారులు, విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం, జాతీయ ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం (హౌసింగ్), విద్యుత్ రంగాలకు సంబంధించి ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని, 2026-27 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ప్రతిపాదించిన పనుల వివరాలను సంబంధిత అధికారులతో కూలంకషంగా చర్చించారు.

**సభ్యుల ద్వారా ప్రధాన సమస్యల ప్రస్తావన అధికారుల వివరణ**
సాగునీరు మరియు వ్యవసాయం: 3వ స్థాయీ సంఘ చైర్మన్ బుర్రా అనుబాబు మరియు గొల్లప్రోలు జెడ్పిటిసి సభ్యులు మాట్లాడుతూ, రైతులకు వరి పంట సాగు నిమిత్తం తక్షణమే నీరు విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. దీనిపై స్పందించిన అధికారులు వారం రోజుల్లో నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖాధికారులు పంటల సాగుపై సభ్యులకు అవగాహన కల్పించడంతో పాటు, పంటల ద్వారా ప్రభుత్వపరంగా అందే ఇన్సూరెన్స్ వివరాలను వివరించారు.వైద్యం మరియు మౌలిక వసతులు: 6వ స్థాయీ సంఘ చైర్మన్ మేరుగు పద్మలత తొండంగి మండలంలో రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా, ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయాలలో రక్తం ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**జెడ్పిటిసి సభ్యుల విజ్ఞప్తులు:** జగ్గంపేట, రాజోలు, మామిడికుదురు, రౌతులపూడి, గంగవరం ఏజెన్సీ మరియు మారేడుమిల్లి జెడ్పిటిసి సభ్యులు స్పందిస్తూ.. ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్ నిర్మించాలని, రాజోలు మండలం చేన్నడం గ్రామంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనం నిర్మించాలని కోరారు. కాట్రేనికోన జెడ్పిటిసి సభ్యులు తమ మండలంలోని కొన్ని గ్రామాల్లో పంట కాలువల పూడికతీత పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాల ప్రగతి మరియు ముగింపు సమావేశంలో భాగంగా జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖాధికారి, సాంఘిక సంక్షేమ శాఖాధికారి మరియు ఇతర శాఖల అధికారులు తమ పరిధిలోని ప్రగతి నివేదికలను, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను సభకు వివరించారు.అనంతరం జెడ్పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు మీడియాతో మాట్లాడుతూ, ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ప్రజల నుంచి వ్యక్తమవుతున్న సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈవో వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు, డిప్యూటీ సీఈవో డి. శ్రీలలిత, వివిధ జిల్లాల శాఖాధికారులు, జెడ్పీ పరిపాలనాధికారులు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

### కూటమి ప్రభుత్వ రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ బ్యూరో, 12 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తూ, అభివృద్ధి సంక్షేమాన్ని సమపాలలో అందిస్తూ పాలన కొనసాగించడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా బుధవారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు స్థానిక 28 వ డివిజన్ నందు డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించి, రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగుతోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా పాలన సాగించడం జరుగుతుందని, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, క్లస్టర్ ఇన్చార్జి గదుల సాయిబాబా, ఓలేటి రత్నసాగర్, డివిజన్ ఇంచార్జ్ రెడ్డనం సత్తిబాబు, భాజపా నాయకులు దొడ్డి వీరేంద్ర, జనసేన నాయకులు కాకర్ల అబ్బాయి, సుంకర శ్రీనివాసరావు, జిసి పాణి, దూళ్ల సూరిబాబు, గంజి గోపి, నెల్లి రమణ, అనసూయ మాధవరావు, యాళ్ల రామకృష్ణ, బవర్ లాల్, సుంకర శేకర్, వల్లపుదాసు మంగ, పప్పు రామకృష్ణ, శ్రీను, దవులూరి భద్రరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఇంటా సంక్షేమం మరియు అభివృద్ధి

### బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**బాపట్ల, 12 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** బాపట్ల పట్టణంలోని 17వ వార్డులో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగు దేశం' ప్రచార కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచడమే తన ధ్యేయమని స్పష్టం చేసిన ఆయన, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ప్రభుత్వ సహకారంతో పాటు దాతల చేయూత అవసరం

### డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు

**గుంటూరు, 12 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు దాతల చేయూత తోడైతేనే విద్యాసంస్థలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు అన్నారు. విద్యాసంస్థల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా వర్సిటీ అభివృద్ధికి విశేష సేవలు, ఆర్థిక సహకారం అందించిన దాతలను సత్కరించేందుకు బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీసీ ఆచార్య కె.గంగాధరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని డిప్యూటీ స్పీకర్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ, దాతలను గుర్తించి గౌరవించడం గొప్ప సంప్రదాయమన్నారు. వర్సిటీ పాలకులు దాతలను స్మరించుకుని సత్కరించడం వారి దాతృత్వంతో పాటు సంస్కారానికి అద్దం పడుతోందన్నారు. ఐదు దశాబ్దాల ప్రస్థానంలో ఏఎన్‌యూ విద్య, పరిశోధన తదితర రంగాల్లో విశేష పురోగతి సాధించి వేలాది మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిందన్నారు. దేశ, రాష్ట్ర ప్రగతి విద్యా సంస్థల అభివృద్ధితో ముడిపడి ఉందని, అందువల్ల విద్యాసంస్థలకు దాతల సహకారం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. ఏఎన్‌యూ దాతల సత్కార కార్యక్రమం తనకు స్ఫూర్తినిచ్చిందని, ఇదే స్ఫూర్తితో తన నియోజకవర్గంలో విద్యాసంస్థల అభివృద్ధికి చేయూతనిచ్చిన దాతలను గుర్తించి సన్మానిస్తానని తెలిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, స్వర్ణోత్సవ వేళ వర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములైన దాతలను గుర్తించి సత్కరించడం అభినందనీయమన్నారు. ఏఎన్‌యూ ఏర్పాటుకు దారితీసిన చారిత్రక పరిణామాలను ఆయన వివరించారు. గుంటూరు ప్రాంతంలో ఉన్నత విద్యాభివృద్ధికి ఏఎన్‌యూ కీలక కేంద్రంగా ఎదిగిందన్నారు. వర్సిటీ ప్రగతిలో దాతల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాలను అందించడంతో పాటు వనరుల సమర్థ వినియోగంపై దృష్టి సారించాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠ్యప్రణాళికలను తీర్చిదిద్దాలని సూచించారు. ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంచాలకులు డాక్టర్ అరుణ్‌కుమార్ మొహంతి మాట్లాడుతూ, దాతల సహకారంతో నిర్మించిన విశాలమైన ఆడిటోరియంలో నిరంతరం సదస్సులు, సమావేశాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వీసీ ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ, ఏఎన్‌యూ ఐదు దశాబ్దాల ప్రస్థానంలో విద్య, పరిశోధన, క్రీడలు, మౌలిక వసతుల రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. ఈ ప్రస్థానంలో దాతలు, విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులు, అధికారులు, వివిధ సంస్థలు అందించిన సహకారం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. వర్సిటీ అభివృద్ధికి విశిష్ట సేవలతో పాటు ఆర్థికంగా సహకరించిన బొమ్మిడాల కృష్ణమూర్తి, జాగర్లమూడి మురళీమోహన్, రిటైర్డ్ ఐఏఎస్ ఎల్.వి.సుబ్రహ్మణ్యం, తులసి రామచంద్ర ప్రభు, జి.ఎస్.జి.అయ్యంగార్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, పాలడుగు లక్ష్మణ రావు, రాయపాటి శ్రీనివాస్, ముప్పలనేని శ్రీనివాస్, వై.వి. ఆంజనేయులు, జి.శివరామకృష్ణ ప్రసాద్, ఎం.కమలాకర్ బాబు, కె.వీరబ్రహ్మం, హనుమంతరెడ్డి, ఎస్.భరణి, ఎస్.కె.షమీం భాను, కె.ఎఫ్.పరదేశిబాబు తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షురాలు ఆచార్య కె.రత్నశీలా మణి, రెక్టర్ ఆచార్య ఆర్.శివరామప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, పాలకమండలి సభ్యులు ఆచార్య మురళీమోహన్, ఆచార్య త్రిమూర్తిరావు, డాక్టర్ సుధాకర్, ఆచార్య స్వరూపారాణి, డాక్టర్ వేణుగోపాల్, షమీం బేగం పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ఐక్య విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించిన కాకినాడ నగర కమిటీ



**కాకినాడ బ్యూరో, 12 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఐక్య విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ పి ఆర్ జూనియర్ కాలేజ్ వద్ద స్వాతంత్ర ప్రజాస్వామ్య సోషలిజం జెండాను నగర అధ్యక్షుడు గమనివేలు జెండా ఎగరవేయడం జరిగింది, ఈ సమావేశానికి కాకినాడ జిల్లా అధ్యక్షులు సిహెచ్ లావరాజు మరియు గమినివేలు మాట్లాడుతూ ఐక్య విద్యార్థి సంఘం ఆనాడు విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యలపై 1936లో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏర్పాటుపై విద్యార్థులు కృషి చేశారని అప్పటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని,ఫీజుల భారాన్ని తగ్గించి ప్రతి విద్యార్థికి విద్య అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా ఉద్యమించడం ద్వారా మాత్రమే ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురాగలమని విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడేందుకు ప్రతి విద్యార్థి ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి నగర ఉపాధ్యక్షులు పుష్ప నగర సహాయ కార్యదర్శి మణికంఠ ఫియర్ జూనియర్ అధ్యక్ష కార్యదర్శులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టీల్ బ్రిడ్జ్ ఓపెనింగ్ సంధర్భంగా ట్రాఫిక్ మళ్లింపు



గుంటూరు జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు గురువారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాడేపల్లి టౌన్ ప్రకాశం బ్యారేజి దగ్గరలో కే ఎల్ రావు కాలనీ వద్ద గల స్టీల్ బ్రిడ్జ్ ఓపెనింగ్ సంధర్భంగా ట్రాఫిక్ మళ్లింపు.

**వివరములు :**

**1. విజయవాడ వైపు నుండి ఉండవల్లి కి ప్రకాశం బ్యారేజి మీదుగా వెళ్ళు ప్రయాణికులు**
ప్రకాశం బ్యారేజి చెక్ పోస్టు డౌన్ - సీతానగరం ఘాట్ - రామకృష్ణ మిషన్ స్కూల్ రోడ్డు - ఉండవల్లి స్క్రూ బ్రిడ్జ్ మీదుగా ఉండవల్లి సెంటర్ నుండి వెళ్ళగలరు.

**2. ఉండవల్లి నుండి విజయవాడ కు వెళ్ళు ప్రయాణికులు**
ఉండవల్లి సెంటర్ - స్క్రూ బ్రిడ్జ్ - బోట్ యార్డ్ - రైల్వే అండర్ పాస్ - NTR కట్ట - ఓల్డ్ టోల్ గెట్ సెంటర్ మీదుగా విజయవాడ కు వెళ్ళగలరు.

**3. తాడేపల్లి బైపాస్ నుండి ప్రకాశం బ్యారేజి మీదుగా విజయవాడ వెళ్ళు ప్రయాణికులు**
ఓల్డ్ టోల్ గెట్ సెంటర్ - NTR కట్ట - పట్టాభి సీతారామయ్య రోడ్డు - మహానాడు రోడ్డు నెంబరు-3 - సీతానగరం ఘాట్ - ప్రకాశం బ్యారేజి చెక్ పోస్టు మీదుగా విజయవాడ కు వెళ్ళగలరు.

**4. తాడేపల్లి బైపాస్ నుండి హై కోర్టు మరియు సచివాలయం ఉద్యోగులు డ్యూటికి వెళ్ళుటకు మార్గం**
ఓల్డ్ టోల్ గెట్ సెంటర్ - NTR కట్ట - రైల్వే అండర్ పాస్ - బోట్ యార్డ్ - స్క్రూ బ్రిడ్జ్ - ఉండవల్లి సెంటర్ - ఉండవల్లి సచివాలయం నుండి వెళ్ళగలరు.

**5. మంగళగిరి ప్రజలు**
మంగళగిరి వైపు నుండి AIIమీా మీదుగా సాయిబాబా గుడి వడ్డేశ్వరం దీపికా హైవే మీదుగా విజయవాడ.

**6. తాడేపల్లి ప్రజలు విజయవాడ వెళ్ళుటకు**
డోలాస్ నగర్, ప్రకాష్ నగర్, నులకపేట, ముగ్గ రోడ్డు - రైల్వే గెట్ - కొత్తూరు - భరతమాత సెంటర్ - ఓల్డ్ టోల్ గెట్ సెంటర్ మీదుగా విజయవాడ కు వెళ్ళగలరు.
గుంటూరు జిల్లా పోలీసులు విజ్ఞప్తి ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా ప్రజలు, నాయకులు, హైకోర్టు లాయర్లు, హైకోర్ట్ స్టాఫ్ ట్రాఫిక్ మళ్లింపు సహకరించవలసిందిగా కోరుచున్నాము.

# చర్చకు తామెప్పుడూ సిద్ధమే

చర్చా..రచ్చా? ప్రతిపక్షాలే తేల్చుకోవాలి
స్పీకర్కు లేఖ ఇస్తే మధ్యాహ్నం నుంచే చర్చ
అవసరమైతే అర్ధరాత్రి అయినా సిద్ధమే
పార్లమెంట్ ప్రతిష్టంభనపై అమిత్ షా సవాల్
మీ ఉపన్యాసం మాకొద్దు.. కాల్పులకు బాధ్యులెవరో చెప్పండి
మీరైతే రాజీనామా చేయండి..
రాహుల్ గాంధీ డిమాండ్
సభను సజావుగా నడపాలని ఓం బిర్లా విజ్ఞప్తి
చర్చకు తలుపులు తెరిచిన ప్రభుత్వం
రాజకీయ పోరుకే విపక్షం
నేడే చివరి రోజు.. సర్వత్రా ఉత్కంఠ

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రాజకీయ వేడితో మరింత ఉత్కంఠగా మారాయి. విద్యార్థుల ఆందోళనలు, నీట్ పరీక్షలో అవకతవకలు, ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలు, జులై 20న జరిగిన నిరసనల సందర్భంగా పోలీసుల చర్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలం టూ ప్రతిపక్షాలు సభను స్తంభింపజేస్తూ వచ్చాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎదురుదాడికి దిగింది. సమస్యలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే పార్లమెంటరీ నిబంధనల ప్రకారం చర్చ జరగాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. సభలో చర్చ జరగాలా? లేక రచ్చ చేయాలా? అనేది ప్రతిపక్షాలే తేల్చుకోవాలని ఆయన వ్యాఖ్యానిం చడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్లమెంట్ ఆవరణలో బుధవారం ఉదయం మీడియాతో మాట్లాడిన అమిత్ షా.. ప్రతిపక్షాలు స్పీకర్కు లేఖ రాస్తే చర్చకు సిద్ధమని ప్రకటించారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలలోపు లేఖ ఇస్తే.. 3 గంటల నుంచి చర్చ ప్రారంభించేందుకు ప్రభుత్వం! సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థుల ఆందోళనలతో పాటు ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపైనా సమాధానం ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. నీటి వంటి తీవ్రమైన అంశంపై కేవలం ఒక ప్రకటన చేయాలని కోరడం సరైన పార్లమెంటరీ విధానం కాదని అమిత్ షా అన్నారు. ఇలాంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశాన్ని సభలో నమోదు చేసుకుని, వాటన్నింటికీ సమాధానాలు ఇస్తానని తెలిపారు. చర్చ ద్వారా దేశ ప్రజలకు పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. పార్లమెంట్లో చర్చించడానికి కొన్ని నిర్దిష్టమైన నియమాలు, పద్ధతులు ఉన్నాయి. పైపైన చర్చ జరపడం సాధ్యం కాదు. అది ప్రతిపక్షాల పద్ధతి కావొచ్చు. కానీ పార్లమెంటరీ పద్ధతి మాత్రం అది కాదు అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

### అవసరమైతే రాత్రి పొద్దుపోయే వరకు చర్చ

కొనసాగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా చర్చ కొనసాగించేందుకు తనకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. స్పీకర్ అనుమతిస్తే ప్రశ్నోత్తరాల సమయాన్ని సైతం వాయిదా వేసి చర్చకు సమయం కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. చర్చ జరిగినంత సేపు తాను స్వయంగా సభలోనే ఉంటానని చెప్పారు. సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి తాను నిరంతరం పార్లమెంట్కు వస్తూ తన ఛాంబర్లోనే ఉంటున్నానని అమిత్ షా తెలిపారు. అయితే ప్రతిపక్షాలు ఉభయ సభలను సజావుగా సాగనివ్వం "పోతే తాను సభలోకి వెళ్లి ఏం చేయగలనని ప్రశ్నించారు. విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ప్రతి అంశంపైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తు చేశారు. చర్చకు



ఒక సమయం నిర్ణయించాల్సి ఉందని, అందుకు ప్రతిపక్షాలు ముందుకు రావాలని కోరారు.

### ఉపన్యాసాలు వినడానికి సిద్ధంగా లేము : రాహుల్

అమిత్ షా వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. పార్లమెంట్లో అమిత్ షా ఇచ్చే ఉపన్యాసాలు వినడానికి ప్రతిపక్షాలు సిద్ధంగా లేవని అన్నారు. జులై 20న జరిగిన నిరసనల్లో విద్యార్థ ఎలపై లాఠీఛార్జ్, కాల్పులు వంటి చర్యలకు ఆదేశాలు ఎవరు ఇచ్చారో హోంమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై ఎవరు కాల్పులు జరిపారు? మేకులు ఉన్న లాఠీలతో విద్యార్థులను కొట్టాలని ఎవరు ఆదేశించారు? ఒక విద్యార్థి కంటి చూపు పోయేలా ఎవరు చేశారు? అంటూ రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఆ ఆదేశాలు అమిత్ షానే ఇచ్చి ఉంటే హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే ఆయన అసమర్థతకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని విమర్శించారు. గత 20 రోజులుగా హోంమంత్రి సభలో కనిపించడం లేదని, సభను ఎదుర్కొనే ధైర్యంఅయనకు లేదని రాహుల్ ఆరోపించారు. మరోవైపు అయోధ్య రామమందిర విరాళాల వ్యవహారం కూడా పార్లమెంట్ ఆవరణలో రాజకీయ చర్చకు దారితీసింది. రామమందిర విరాళాలపై ప్రభుత్వం సమాధానం చెప్పేందుకు నిరాకరిస్తోందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆరోపించారు. ఇది రాష్ట్రానికి సంబంధించిన అంశమని ప్రభుత్వం చెబుతోందని ఆమె విమర్శించా రు. దేశవ్యాప్తంగా ప్రజలు విశ్వాసంతో రామమందిర నిర్మాణానికి విరాళాలు ఇచ్చారని, విదేశాల్లోని భక్తులు క రీడా విరాళాలు అందించారని ప్రియాంకగాంధీ పేర్కొ న్నారు. లోక్సభ ఎన్నికలకు ముందు రామమందిర అంశాన్ని బీజేపీ రాజకీయంగా ఉపయోగించుకుందని ఆరోపించారు. దేశప్రధాని రామమందిరాన్ని ప్రారంభిం చినప్పుడు అది కేవలం రాష్ట్రానికి సంబంధించిన అంశంగా ఎలా మారుతుందని ఆమె ప్రశ్నించారు. ' పార్లమెంట్ వర్షాకాల సమావే'శాలు ముగింపుదశకు చేరుకున్నప్పటి కీ ప్రతిష్ఠంభన కొనసాగుతుండటంపై ప్రియాంక గాంధీ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ప్రజలకు సమాధానం చెప్పా ల్సిన ప్రభుత్వమే తన బాధ్యత నుంచి తప్పించుకుం టోందని ఆరోపించారు. పేపర్ లీక్ వివాదంపై దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన యువతపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్, పెల్లెట్ గన్స్ ఉపయోగించారని ఆమె ఆరోపించారు. బీహార్లో నిరసన చేస్తున్న విద్యార్థులపై ఏకే-47 ఎక్కుపెట్టిన ఘటనపై కూడా ప్రభుత్వం వివరణ ఇవ్వాల ని డిమాండ్ చేశారు. విద్యార్థులపై ఇలాంటి చర్యలకు ఎవరు ఆదేశాలు ఇచ్చారో అమిత్ షా పార్లమెంట్లో " సమాధానం చెప్పాలని కోరారు.

### సభను నడవనివ్వండి; ఓం బిర్లా

పార్లమెంట్ లో ప్రతిష్ఠంభనపై లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. నిరసనలు, నినాదాలతో లోక్సభ ప్రతిష్ఠను దెబ్బతీయడం సమంజసం కాదని సభ్యులకు సూచించారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు పార్లమెంట్ వేదిక అని, గ సభ్యులు తమ అభిప్రాయాలను సభలోనే వ్యక్తం చేయాలని కోరారు.

### కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ ఆమోదం

కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా కేరళంగా మార్చే ప్రక్రియలో మరో కీలక అడుగు పడింది. కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో లోక్సభ, రాజ్యసభ రెండింటిలోనూ బిల్లు ఆమోదం పొందింది. 'కేరళ బిల్లు-2026'ను లోక్సభ మంగళవారం ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించింది. రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ కేరళ శాసనసభ 2024లో తీర్మానం చేసింది. మలయాళంలో రాష్ట్రాన్ని సాధారణంగా 'కేరళం'గా పిలుస్తుండగా, రాజ్యాంగంలోని అధికారిక పేరు మాత్రం 'కేరళ' అనే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మలయాళ స్థానిక ఉచ్చారణకు అనుగుణంగా అధికారిక పేరును మార్చాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం 2026 ఫిబ్రవరిలో ఆమోదం తెలిపింది. అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ప్రకారం అవసరమైన పక్రియను పూర్తి చేస్తూ పేరు మార్పు బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకువచ్చారు. రెండు సభల్లోనూ బిల్లు ఆమోదం పొందడంతో, తదుపరి రాజ్యాంగపరమైన పక్రియ పూర్తయిన తర్వాత రాష్ట్రం అధికారిక పేరు 'కేరళం'గా మారనుంది. ఇందుకోసం రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్లో రాష్ట్రం పేరును సవరించాల్సి ఉంటుంది.

## లుంగీవాలా వ్యాఖ్యల కలకలం

### బీజేపీ ఎంపీ సుష్మితా దేవ్ వ్యాఖ్యలపై ఎంపీ జాన్ బ్రిట్టాస్ ఆగ్రహం

**న్యూఢిల్లీ :** రాజ్యసభలో 'లుంగీవాలా వ్యాఖ్యలు' కలకలానికి దారి తీశాయి. బీజేపీ ఎంపీ సుష్మితా దేవ్ తనను లుంగీవాలా అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని సీపీఐ (ఎమ్) ఎంపీ జాన్ బ్రిట్టాస్ ఆరోపించారు. ఆమె వ్యాఖ్యలను ఖండిస్తూ తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టారు. దక్షిణాది వ్యక్తిగా తన ఆహార్యం తనకు ఎంతో గర్వకారణమని ఎంపీ జాన్ బ్రిట్టాస్ తెలిపారు. పార్లమెంటు వేదికగా కించపరిచే వ్యాఖ్యలు చేయడం విచారకరమని అన్నారు. 'ఇటీవల ఓ రోజు నేను సభలో మాట్లాడుతుంటే ఆమె లుంగీవాలా అంటూ నన్ను ఉద్దేశించి అమర్యాదకర వ్యాఖ్యలు చేశారు. నేను ధోతీతో ఉన్నా. మలయాళీని, దక్షిణాది వ్యక్తిని అయినందుకు గర్వపడుతున్నా. అయితే, అవమానకర వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఈ విషయంపై సభ దృష్టి సారించాలి. ఆమెకు వ్యతిరేకంగా ప్రివిలెజ్ మోషన్ను ప్రవేశపెట్టాను' అని తెలిపారు. తన బాధ్యతలు నిర్వర్తించనీయకుండా ఎంపీ దేవ్ పదే పదే అడ్డుపడ్డారని ఎంపీ బ్రిటాస్ ఆరోపించారు. పలు మార్లు లుంగీవాలా అని అన్నారని ఆరోపించారు. ఈ వార్తలపై రాజ్యసభలో జేపీ నడ్డా మాట్లాడుతూ లుంగీ కామెంట్స్ను తాము సమర్థించమని స్పష్టం చేశారు. బ్రిట్టాస్ అభ్యంతరాలు, వ్యాఖ్యలు అన్నీ రికార్డుల్లోకి చేరాయని అన్నారు. తమ దృష్టిలో అది ధోతీ అని కూడా చెప్పారు. సభ హుందాతనాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కూడా అభిప్రాయపడ్డారు. 'సభ సభ్యులందరూ సమానమే. ఒక ఎంపీపై ఆరోపణలు వచ్చాయి కాబట్టి వారికి తమ వివరణ ఇచ్చేందుకూ అవకాశం ఇస్తున్నాము' అని అన్నారు.

# జస్టిస్ వర్మ నేరస్థుడే!

ఆయన మీద వచ్చిన
అన్ని ఆరోపణలూ రుజువయ్యాయి
నోట్లకట్టలు ఎలా వచ్చాయన్నదానిపై
న్యాయమూర్తి సరైన జవాబివ్వలేదు..
సాక్ష్యాధారాలను ధ్వంసం చేసే యత్నం
జస్టిస్ వర్మ వివరణ
తప్పించుకునే విధంగా ఉంది
త్రిసభ్య కమిటీ నిర్ధారణ..
పార్లమెంటుకు నివేదిక సమర్పణ
శీతాకాల సమావేశాల్లో జస్టిస్
వర్మ అభిశంసన ప్రక్రియ?

**న్యూఢిల్లీ :** ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికా రిక నివాసంలోని స్టోర్రూంలో భారీ ఎత్తున డబ్బు దొరికిన మాట వాస్తవమేనని. ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చిందన్నదానిపై ఆయన ఇచ్చిన వివరణ తప్పించుకునే విధంగా ఉందని లోక్సభ స్పీకర్ నియమించిన త్రిసభ్య కమిటీ తెలిపింది. జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలను రుజువైనట్లు గానే భావించవచ్చునని, ఈ మేరకు తమకుతగిన సాక్ష్యాధారాలు లభించాయని పేర్కొంది. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్య సభ్యులుగా ఉన్న కమిటీ తన నివేదికను బుధవారం పార్లమెంట్ ఉభయ సభలకు సమర్పించింది. జస్టిస్ వర్మపై నమోదైన మూడు ఆరోపణలు రుజువయ్యాయని ఈ నివేదికలో దర్యాప్తు కమిటీ స్పష్టం చేసింది. మొదటి ఆరోపణ ప్రకారం.. తన నివాసంలో దొరికిన నోట్ల కట్టలు ఎవరివి? ఎక్కడి నుంచి వచ్చాయి? అన్న ప్రశ్నలకు సంతృప్తికరమైన వివ రణ ఇవ్వటంలో జస్టిస్ వర్మ విఫలమయ్యారని, కాబట్టి, ఆ ఆరోపణ రుజువైందని పేర్కొంది. నోట్లకట్టలు బయటపడిన ఘటనకు సంబంధించిన సాక్ష్యాధారాలను భద్రపర్చలేదని, సంబంధిత అధికారులు తనిఖీ చేసి సీల్ చేయటానికి ముందే స్టోరూంలో ఉన్న వస్తువులను చిందరవందర చేసి ఆధారాలను చెరిపేసే ప్రయత్నం చేశారన్నది రెండో ఆరోపణ. ఇది కూడా రుజువైందని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. మూడో ఆరోపణ.. తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బాధ్యతగా, పారదర్శకంగా, నిజాయితీగా వ్యవహరించాల్సిన న్యాయమూర్తి వైఖరి ఆ విధంగా లేదన్నది కూడా రుజువైందని కమిటీ తెలిపింది. ఘటన జరి



గిన తర్వాత కరెన్సీ నోట్లు మాయం కావటం వెనుక కారణా లను కూడా జడ్జి వెల్లడించలేదని, సాక్ష్యాధారాలను ధ్వంసం చేసేలా స్టోరూంను శుభ్రం చేయించారని వెల్లడించింది. సాక్షులు సమర్పించిన ఆధారాలతో ప్రశ్నించినప్పుడు జస్టిస్ వర్మ తప్పించుకునే విధంగా, అసంతృప్తికరంగా సమాధానా లిచ్చారని పేర్కొంది. అంతేగాక, క్రాస్ ఎగ్జామినేషన్కు హాజరు కావటానికి జస్టిస్ వర్మ ముందుకు రాలేదని గుర్తు చేసింది. వీటన్నింటి రీత్యా అతడిపై వచ్చిన ఆరోపణలు అన్నీ రుజువైనట్లుగా భావిస్తున్నామని కమిటీ తేల్చి చెప్పింది. ఈ మేరకు రెండు సంపుటాల్లో నివేదికను స్పీక ర్కు సమర్పించింది

## షార్ట్కట్ కోసం వెంపర్లాడితే నష్టపోతాం

### అర్థవంతమైన మార్గంలో సాగితేనే మంచిది.. జెన్ జీలకు మోదీ పరోక్ష హెచ్చరికలు

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ జెన్జీ యువతకు కీలక సూచన చేశారు. షార్ట్కట్ కోసం వెంపర్లాడితే నష్టపోయే ప్రమాదమే ఎక్కువని ప్రధాని హెచ్చరించారు. జీవితంలో ముందుకుసాగే క్రమంలో అర్థవంతమైన మార్గాలను ఎంచుకోవాలని హితవు పలికారు. మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ ఆత్మకథ పుస్తకం విడుదల సందర్భంగా ఆయన మాట్లాడారు. కొందరు వ్యక్తులు వేగంగా గమ్యాన్ని చేరుకునేందుకు ఫుట్బ్రిడ్జిలను వాడకుండా రైల్వే ట్రాక్లను దాటుతుంటారని మోదీ గుర్తుచేశారు. అలాంటి వారికోసమే రైల్వే స్టేషన్లలో బోర్డులపై ప్రదర్శించే హెచ్చరికలు జీవిత పాఠాలను నేర్పుతాయన్నారు. మన ఆలోచనలపై ప్రభావం చూపించే ఇన్ఫ్లుయెన్సర్లు, రీల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. మీరు ముందుకు వెళ్లే మార్గం కావాలనుకుంటే.. మీరు ఆరాధించే వ్యక్తుల ఆత్మకథ చదవండని సూచించారు. ఇటీవల కాలంలో మోదీ జెన్జీ యువతతో కనెక్ట్ అయ్యేలా తన సోషల్ మీడియా యాక్టివిటీలో మార్పులు చేసుకుంటున్నారు. ఇన్స్టాగ్రామ్లో సెల్ఫీ వీడియోలను పోస్టు చేస్తున్నారు. యువత వాడే భాషను ఉపయోగిస్తున్నారు. అదే సమయంలో రీల్స్కే పరిమితం కాకుండా కెరీర్పైనా దృష్టిపెట్టాలని సూచించారు.

## మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

### ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ

**న్యూఢిల్లీ:** భారత మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుంది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.

## మీరు మారిపోయారు.. మోడీతో ఖర్గే

### సుప్రియా సూలె కూతురు వివాహ రిసిప్షన్లో సరదా సన్నివేశం

**న్యూఢిల్లీ:** రాజకీయ విభేదాలు పక్కనపెట్టి నేతలు సరదాగా మాట్లాడుకున్న దృశ్యం ఓ వివాహ వేడుకలో కనిపించింది. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మధ్య జరిగిన చిన్నపాటి సంభాషణ నవ్వులు పూయించింది. దిల్లీలో ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే కుమార్తె వివాహ రిసెప్షన్లో ఈ సరదా సన్నివేశం చోటుచేసుకుంది. రిసెప్షన్కు రాహుల్గాంధీ, ప్రియాంకా గాంధీ, ఖర్గే తదితరులు హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వద్దకు వెళ్లి కరచాలనం చేశారు. అనంతరం ప్రియాంకను పలకరించిన మోదీ.. ప్రియాంకా జీ ఎలా ఉన్నారు? అని అడగగా.. బాగున్నాను... మీరెలా ఉన్నారు? అంటూ ఆమె బదులిచ్చారు. నేను అలాగే ఉన్నాను అని మోదీ నవ్వుతూ అన్నారు. వెంటనే అక్కడే ఉన్న ఖర్గే కల్పించుకుని.. 'అలా ఏమీ లేదు మీరు కొంచెం మారిపోయారు' అంటూ సరదాగా చమత్కరించారు. దీంతో మోదీ నవ్వుతూ ఖర్గే భుజంపై తట్టారు. ఇద్దరూ సరదాగా చేతులు కలుపుతూ నవ్వుకున్నారు. సుప్రియా సూలే కుమార్తె రేవతి వివాహం నాగ్పూర్కు చెందిన పారిశ్రామికవేత్త సరంగ్ లఖానీతో జూన్లో ముంబైలో జరిగింది. ఢిల్లీలోని 6, జనపథ్లో సోమవారం రాత్రి ఘనంగా రిసెప్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖ నేతలు హాజరయ్యారు.

## టాటా సన్స్ ఛైర్మన్ రాజీనామా

### ఆరు నెలల ముందే తప్పకున్న చంద్రశేఖరన్

**న్యూఢిల్లీ:** టాటా సన్స్ ఛైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేశారు. ఈ సంస్థ ఛైర్మన్ పదవిని తాను మరోసారి కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఆగస్టు 18వ తేదీన ఆ సంస్థ సర్వసభ్య సమావేశం జరగనుంది. అందుకు కొద్ది రోజుల ముందు చంద్రశేఖరన్ రాజీనామా చేయడం ప్రాముఖ్యత సంతరించుకుంది. టాటా గ్రూప్లో తాను 40 ఏళ్ల పాటు వృత్తి జీవితాన్ని పూర్తి చేసుకున్నానని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక సంస్థకు సేవలందించడం ద్వారా సంతృప్తికరమైన అవకాశం లభించిందన్నారు. అందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత దశాబ్ద కాలంగా టాటా సన్స్కు నాయకత్వం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇది అపారమైన బాధ్యత అని అభివర్ణించారు. వారసత్వంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా టాటా బోర్డుకు ఆయన విజ్ఞప్తి చేశారు. 2027, ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఆయన పదవి కాలం ఉంది. కానీ కొన్ని నెలల మందే ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో టాటా సంస్థ షేర్లు దాదాపు 5 శాతం మేర పడిపోయాయి. గతంలో చంద్రశేఖరన్ టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్గా పని చేశారు. 2017లో టాటా సన్స్ ఛైర్మన్గా చంద్రశేఖరన్ నియమితులయ్యారు. నాటి నుంచి ఆయన అదే పదవిలో కొనసాగుతున్నారు. అయితే ఈ సంస్థ ఛైర్మన్గా చంద్రశేఖరన్ను మళ్లీ నియమించడంపై టాటా సన్స్, టాటా ట్రస్ట్ మధ్య వివాదం నెలకొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన రాజీనామా చేశారని తెలుస్తోంది. టాటా గ్రూప్ సంస్థలో స్టీల్, మోటర్స్, టీసీఎస్, ఇండియన్ హోటల్స్ ఉన్నాయి. ఎన్ చంద్రశేఖరన్ ఇప్పటి వరకు వీటికి ఛైర్మన్గా వ్యవహరించారు.

## ముంబై ఘాట్కోపర్ ప్రాంతంలో విరిగిపడ్డ కొండచరియలు

### ఇద్దరు వ్యక్తులు మృతి... శిథిలా కింద చిక్కున్న పలువురు

**ముంబై:** ముంబైలో భారీ వర్షాల వేళ ఘట్కోపర్-కుర్లా రహదారి సమీపంలోని అశోక్ నగర్లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఆరుగురు మృతి చెందారు. పలువురు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున చిరాగ్ నగర్లోని గౌషియా చాల్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రాథోడ్ మెడికల్ సమీపంలో కొండచరియలు విరిగిపడటంతో అక్కడి ఇళ్లు శిథిలాల కింద చిక్కుకున్నాయి. ముంబై పోలీసులు, బీఎంసీ అధికారులు ఇప్పటివరకు ఆరుగురి మృతదేహాలను వెలికితీసి సమీప ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండొచ్చన్న అనుమానంతో సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ముంబై ÷ర్ బ్రిగేడ్, పోలీసులు, 108 అంబులెన్స్ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్, బీఎంసీ వార్డు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను తొలగిస్తూ ప్రాణాలతో ఉన్నవారి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటనలో ఇళ్లలో చిక్కుకున్న 18 ఏళ్ల సోహెల్ అన్సారీ, 14 ఏళ్ల మొహమ్మద్ అన్సారీలను రక్షించి సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఇద్దరికీ స్వల్ప గాయాలు కావడంతో చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా, వర్షాకాలానికి ముందే ఈ ప్రాంతంలోని పలు ఇళ్లకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడినట్లు డీసీపీ గణెళిశ్ షిండే చెప్పారు. ముంబై మేయర్ రీతూ తవడే, అదనపు మున్సిపల్ కమిషనర్ అవినాశ్ దాకనే.. ఘటనా స్థలాన్ని సందర్శించారు.

# ఆఫ్ఘనిస్థాన్‌తో టీమిండియా సిరీస్ ఖరారు

## బంగ్లాదేశ్ పర్యటన రద్దయినట్టేనా?

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ తర్వాత చిన్న విరామం తీసుకున్న భారత క్రికెట్ జట్టు మళ్లీ బిజీ కానుంది. సెప్టెంబర్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్‌లో టీమిండియా తలపడనుంది. ఈ సిరీస్‌ను ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) అధికారికంగా ఖరారు చేసింది. అయితే, ఈ షెడ్యూల్ కారణంగా సెప్టెంబర్‌లోనే జరగాల్సిన బంగ్లాదేశ్ పర్యటనపై అనుమానాలు నెలకొన్నాయి. క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. ఈ మూడు టీ20 మ్యాచ్‌లు సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనున్నాయి. ఈ సిరీస్‌కు ఆఫ్ఘనిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. "భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య 2026 సిరీస్ సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు జరగనుందని ఏసీబీ నిర్ధారిస్తోంది" అని ఏసీబీ సీఈఓ నసీబ్ ఖాన్ తమ వాణిజ్య భాగస్వాములకు రాసిన లేఖలో పేర్కొన్నట్లు సమాచారం. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 1 నుంచి 13 వరకు భారత్ బంగ్లాదేశ్‌లో పర్యటించాల్సి ఉంది. ఈ పర్యటనలో ఆరు వైట్-బాల్ మ్యాచ్‌లు ఉన్నాయి. ఇప్పుడు ఆఫ్ఘన్ సిరీస్ తేదీలు ఖరారు కావడంతో బంగ్లా పర్యటన సందిగ్ధంలో పడింది. బీసీసీఐతో చర్చించిన తర్వాతే మ్యాచ్‌ల తేదీలు, వేదికలను ఖరారు చేసినట్లు ఏసీబీ తమ లేఖలో స్పష్టం చేసింది. ఈ సిరీస్‌కు సంబంధించి అధికారికంగా బహిరంగ ప్రకటన ఇంకా చేయనప్పటికీ, తమ భాగస్వాముల కోసం తేదీలు, వేదికలను నిర్ధారిస్తున్నట్లు ఏసీబీ ఆ లేఖలో తెలిపింది. ఈ పరిణామంతో సెప్టెంబర్‌లోని బంగ్లాదేశ్ పర్యటన దాదాపుగా రద్దయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.




## గుజరాత్‌కు తిరిగి వెళ్లాలనుకున్న హార్దిక్ పాండ్యా.. ఆ కండిషన్‌తో ఆఖర్లో బెడిసికొట్టిన డీల్!

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఐపీఎల్ భవిష్యత్తుపై నెలకొన్న ఉత్కంఠకు మరో కొత్త మలుపు తోడైంది. ముంబై ఇండియన్స్‌ను వీడాలని నిర్ణయించుకున్న అతడు, 2027 సీజన్‌కు ముందు తన పాత ఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్‌తో చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే, కెప్టెన్సీ పగ్గాలు తనకే ఇవ్వాలనే షరతు పెట్టడంతో ఈ డీల్ ముందుకు సాగలేదని తెలుస్తోంది. దీంతో అతని భవిష్యత్తు మరింత సంక్లిష్టంగా మారింది. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం ప్రకారం.. పాండ్యాను తిరిగి జట్టులోకి తీసుకునేందుకు గుజరాత్ ఫ్రాంచైజీ తొలుత సుముఖంగానే ఉంది. ఈ విషయాన్ని ప్రస్తుత కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో చర్చించగా, అతడు కూడా తన అంగీకరించాడు. కానీ, జట్టులోకి రావాలంటే కెప్టెన్సీ తనకే ఇవ్వాలని హార్దిక్ షరతు విధించడంతో నిర్ణయాధికారంలో ఉన్న ప్రతి ఒక్కరూ దీనికి 'నో' చెప్పినట్లు సమాచారం. "అతడు తిరిగి రావడానికి ఫ్రాంచైజీకి ఎలాంటి అభ్యంతరం లేదు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తోనూ చర్చించాం, అతను కూడా సరే అన్నాడు. కానీ, కెప్టెన్సీ షరతు పెట్టడంతో అందరూ వద్దన్నారు" అని ఫ్రాంచైజీ వర్గాలు తెలిపినట్లు సదరు పత్రిక పేర్కొంది. అయితే, ఈ విషయంపై హార్దిక్ పాండ్యా ప్రతినిధిని సంప్రదించగా, అతడు భిన్నమైన వాదన వినిపించాడు. హార్దిక్ ఏ ఫ్రాంచైజీతోనూ నేరుగా బదిలీ లేదా ట్రేడ్ గురించి చర్చలు జరపలేదని స్పష్టం చేశాడు. ఏవైనా సంప్రదింపులు జరిగితే, అవి ముంబై ఇండియన్స్ ద్వారానే జరుగుతాయని తెలిపాడు. ప్రస్తుతం హార్దిక్ చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో కూడా ట్రేడింగ్ కోసం చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. హార్దిక్ పాండ్యా నాయకత్వంలోనే గుజరాత్ టైటాన్స్ 2022లో టైటిల్ గెలిచి, 2023లో ఫైనల్‌కు చేరిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అతడు తన పాత జట్టు ముంబై ఇండియన్స్‌కు తిరిగి వచ్చాడు. ముంబైలో రోహిత్ శర్మ స్థానంలో కెప్టెన్ అవ్వడంతో అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొన్నాడు. డ్రెస్సింగ్ రూంలోనూ రోహిత్‌కు ఉన్నంత గౌరవం, పట్టు హార్దిక్‌కు లభించలేదని వార్తలు వచ్చాయి. మరోవైపు ముంబై యాజమాన్యం జట్టును పునర్‌నిర్మించాలని చూస్తోంది. ఈ క్రమంలో హార్దిక్‌తో సహా పలువురు సీనియర్లను వదులుకునే అవకాశం ఉంది.




## టీమిండియాతో టెస్టుకు ముందు శ్రీలంకకు గట్టి ఎదురుదెబ్బ

కీలక ఆటగాళ్లు ఔట్



భారత్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు శ్రీలంక జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆగస్టు 15న గాలే వేదికగా ప్రారంభం కానున్న తొలి టెస్టుకు ఆ జట్టు కీలక బ్యాటర్లు కుశాల్ మెండిస్, పతుమ్ నిస్సంక గాయాల కారణంగా దూరమయ్యారు. ఈ నేపథ్యంలో ఆల్‌రౌండర్ ధనంజయ డిసిల్వా సారథ్యంలో 16 మంది సభ్యులతో కూడిన జట్టును శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ) నేడు ప్రకటించింది. గత నెల 19న కొలంబోలో జరిగిన లంక ప్రీమియర్ లీగ్ (ఎల్‌పీఎల్) మ్యాచ్‌లో పరుగు తీస్తుండగా కుశాల్ మెండిస్ కుడి తొడ కండరాలకు గాయమైంది. అప్పటి నుంచి అతను జాతీయ హై-పెర్ఫార్మెన్స్ సెంటర్‌లో కోలుకుంటున్నాడు. మరోవైపు మరో ఓపెనర్ పతుమ్ నిస్సంక గత నెలలో లండన్‌లో మణికట్టుకు చేయించుకున్న శస్త్రచికిత్స నుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదు. దీంతో ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లు తొలి టెస్టుకు అందుబాటులో లేకుండా పోయారు. ఈ కీలక ఆటగాళ్ల గైర్హాజరీతో సెలక్టర్లు వెటరన్ వికెట్ కీపర్-బ్యాటర్ నిరోషన్ డిక్వెల్లా వైపు మొగ్గు చూపారు. 2023లో చివరిసారిగా టెస్టు ఆడిన డిక్వెల్లా, 54 టెస్టుల అనుభవంతో మళ్లీ జట్టులోకి వచ్చాడు. భారత్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆడిన అంజలా బండార కంటే డిక్వెల్లా అనుభవానికే సెలక్టర్లు ప్రాధాన్యత ఇచ్చారు. ఇదే ప్రాక్టీస్ మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టి ఆకట్టుకున్న ఆఫ్ స్పిన్ ఆల్‌రౌండర్ కేశర నువంతకు తొలిసారిగా టెస్టు జట్టులో చోటు దక్కింది. పేసర్లు కసున్ రజిత, ఇసిత విజేసుందరపై వేటు పడింది. ప్రాక్టీస్ మ్యాచ్‌లో 66, 63 నాటౌట్ స్కోర్లతో రాణించిన నిషాన్ మధుష్క జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. జట్టుకు ధనంజయ డిసిల్వా కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, కమిందు మెండిస్ వైస్-కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. దినేశ్ చండిమాల్, లహిరు ఉడార, పసిందు సూరియబండార, సోనాల్ డినుషాలతో బ్యాటింగ్ లైనప్ బలంగా కనిపిస్తోంది. స్పిన్ విభాగానికి ప్రభాత్ జయసూర్య నాయకత్వం వహించనుండగా, అతనికి రమేశ్ మెండిస్, కొత్త కుర్రాడు నువంత సహకారం అందించనున్నారు. ఇక, పేస్ దళానికి అసిత ఫెర్నాండో సారథ్యం వహించనుండగా, లహిరు కుమార, విశ్వ ఫెర్నాండో, మిలన్ రత్నాయకే, దిల్షాన్ మధుశంకలు పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. భారత్, శ్రీలంక మధ్య రెండో టెస్టు ఆగస్టు 23 నుంచి 27 వరకు కొలంబోలోని ఎస్ఎస్‌సీ మైదానంలో జరగనుంది.

### శ్రీలంక జట్టు:

ధనంజయ డిసిల్వా (కెప్టెన్), కమిందు మెండిస్ (వైస్ కెప్టెన్), లహిరు ఉడార, నిషాన్ మధుష్క, దినేశ్ చండిమాల్, పసిందు సూరియబండార, సోనాల్ డినుషా, నిరోషన్ డిక్వెల్లా (వికెట్ కీపర్), రమేశ్ మెండిస్, ప్రభాత్ జయసూర్య, కేశర నువంత, మిలన్ రత్నాయకే, అసిత ఫెర్నాండో, లహిరు కుమార, విశ్వ ఫెర్నాండో, దిల్షాన్ మధుశంక.

## ఆటగాళ్ల గాయాల వేళ అసలు సమస్య ఇదేనా? లక్ష్మణ్ వ్యాఖ్యలపై కైఫ్ షాక్

భారత క్రికెట్‌లో గాయాల బెడద కొనసాగుతోంది. బుమ్రా సహా పలువురు కీలక ఆటగాళ్లు తరచూ జట్టుకు దూరమవుతున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ 'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్' (సీఓఈ) వ్యవహారం చర్చకు వచ్చింది. అక్కడ కీలక వైద్య, స్పోర్ట్స్ సైన్స్ నిపుణుల నియామకంలో ఎదురవుతున్న ఇబ్బందులపై సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలు మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్‌ను ఆశ్చర్యానికి గురిచేశాయి. సీఓఈలో కీలక స్థానాలను భర్తీ చేసేందుకు పలువురిని సంప్రదించినట్లు లక్ష్మణ్ తెలిపాడు. ఆండ్రూ లీపస్‌తో చర్చలు దాదాపు ఖరారయ్యాయని చెప్పాడు. అయితే కుటుంబ కారణాలతో ఆయన చివరి నిమిషంలో తప్పుకొన్నారని వెల్లడించాడు. స్పోర్ట్స్ సైన్స్ విభాగం కోసం మరో ఆస్ట్రేలియా నిపుణుడిని ఎంపిక చేసినా.. బెంగళూరుకు మారడం కుదరదని చెప్పి ఆయన కూడా తప్పుకొన్నట్లు లక్ష్మణ్ వివరించాడు. పలువురు వైద్య నిపుణులతో ఇంటర్వ్యూలు నిర్వహించి ఐదుగురిని షార్ట్‌లిస్ట్ చేసినట్లు చెప్పాడు. లక్ష్మణ్ వ్యాఖ్యలపై కైఫ్ విస్మయం వ్యక్తం చేశాడు. ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డుల్లో బీసీసీఐ ఒకటని గుర్తుచేశాడు. అలాంటి సంస్థకు ప్రపంచ స్థాయి ఫిజియోథెరపిస్టులు, వైద్య నిపుణులను నియమించుకోవడంలో ఇబ్బందులు రావడం ఆశ్చర్యంగా ఉందన్నాడు. బీసీసీఐ మంచి పారితోషికాలు, ఆకర్షణీయమైన ఒప్పందాలు ఇవ్వగలదని పేర్కొన్నాడు. ఐపీఎల్ కోసం ఆటగాళ్లు తమ దేశాల మ్యాచ్‌లను సైతం వదిలి భారత్‌కు వస్తున్న విషయాన్ని గుర్తుచేశాడు. అలాంటప్పుడు అత్యుత్తమ వైద్య నిపుణులను ఎందుకు ఆకర్షించలేకపోతున్నారో అర్థం కావడం లేదన్నాడు. బుమ్రా తరచూ జట్టుకు దూరమవుతుండటంపై కైఫ్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఇంగ్లండ్‌తో సిరీస్ నిర్ణయాత్మక మూడో వన్డేలో బుమ్రా ఆడలేదని గుర్తుచేశాడు. ఆ మ్యాచ్‌లో భారత్ 387 పరుగులు సమర్పించుకుని ఓడిపోయిందని పేర్కొన్నాడు. గాయాలను తేలిగ్గా తీసుకోకూడదని కైఫ్ సూచించాడు. బీసీసీఐకి చెందిన నిపుణులంతా కలిసి సమస్యపై దృష్టి పెట్టాలని కోరాడు. ఆటగాళ్ల గాయాల సమస్యకు త్వరగా పరిష్కారం కనుగొనాలని స్పష్టం చేశాడు.

## ద్రవిడ్ పేరిట చెక్కుచెదరని మూడు రికార్డులు..

### క్రికెట్ చరిత్రలోనే ప్రత్యేకం.. సచిన్‌కు కూడా సాధ్యం కాలేదు!

భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడిగా, అసలు సిసలైన టెస్ట్ ప్లేయర్‌గా కీర్తి గడించిన ఆటగాడు రాహుల్ ద్రవిడ్. తన అద్భుతమైన టెక్నిక్, అచంచలమైన మానసిక దృఢత్వం, ఎలాంటి ఒత్తిడిలోనైనా ప్రశాంతంగా ఆడే నైజంతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నాడు. అభిమానులు ముద్దుగా 'ది వాల్' అని పిలుచుకునే ద్రవిడ్, తన కెరీర్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి 500కు పైగా మ్యాచ్‌లలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. టెస్టుల్లో ఇప్పటికీ భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా ఉన్నాడు. అయితే, కేవలం పరుగులు, గణాంకాలకు మించి ద్రవిడ్ భారత క్రికెట్‌పై చెరగని ముద్ర వేశాడు. అతడు తన టెస్ట్ కెరీర్‌లో సాధించిన కొన్ని రికార్డులు బ్రేక్ చేయడం దాదాపు అసాధ్యం. అలాంటి మూడు అరుదైన రికార్డుల గురించి తెలుసుకుందాం.

### 1. టెస్టుల్లో అత్యధిక బంతులు ఎదుర్కొన్న ఆటగాడు


టెస్ట్ క్రికెట్‌లో ఓ బ్యాటర్ ఓపిక, సహనానికి ఇది గొప్ప నిదర్శనం. రాహుల్ ద్రవిడ్ తన టెస్ట్ కెరీర్‌లో ఏకంగా 31,258 బంతులను ఎదుర్కొన్నాడు. ప్రత్యర్థి బౌలర్లను అలసిపోయేలా చేయడంలో అతనికి అతనే సాటి. క్రికెట్ చరిత్రలో మరే బ్యాటర్ కూడా ఇన్ని బంతులు ఆడలేదు. ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్న 'గాడ్ ఆఫ్ క్రికెట్' సచిన్ టెండూల్కర్ కూడా 29,437 బంతులతో ద్రవిడ్ వెనుకే నిలిచాడు. ఇది ద్రవిడ్ క్రీజులో ఎంత పట్టుదలగా నిలబడేవాడో స్పష్టం చేస్తుంది.

### 2. క్రీజులో అత్యధిక సమయం గడిపిన రికార్డు

అత్యధిక బంతులు ఆడటమే కాదు, క్రీజులో అత్యధిక సమయం గడిపిన రికార్డు కూడా ద్రవిడ్ పేరిటే ఉంది. తన కెరీర్‌లోని 286 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో కలిపి 44,152 నిమిషాల పాటు క్రీజులో నిలిచాడు. గంటల తరబడి ఏకాగ్రత కోల్పోకుండా బ్యాటింగ్ చేయడం అతని ప్రత్యేకత. ఈ విషయంలోనూ సచిన్ టెండూల్కర్ (41,304 నిమిషాలు) రెండో స్థానంలోనే ఉన్నాడు. విదేశీ పర్యటనల్లో కఠినమైన పిచ్‌లపై భారత జట్టుకు ద్రవిడ్ అందించిన సేవలకు ఈ గణాంకాలే నిలువుటద్దం.

### 3. అత్యధిక సెంచరీ భాగస్వామ్యాలు

క్రికెట్ అనేది ఒక జట్టు క్రీడ అని ద్రవిడ్ పదేపదే నిరూపించాడు. అతడు తన టెస్ట్ కెరీర్‌లో ఏకంగా 88 సార్లు సెంచరీ భాగస్వామ్యాల్లో పాలుపంచుకున్నాడు. ఇది అతని వ్యక్తిగత ప్రతిభకే కాకుండా జట్టుకు వెన్నెముకగా నిలిచిన తీరుకు నిదర్శనం. ఈ జాబితాలోనూ 86 సెంచరీ భాగస్వామ్యాలతో సచిన్ రెండో స్థానంలో ఉన్నాడు. ముఖ్యంగా సచిన్-ద్రవిడ్ జోడీ టెస్టుల్లో 20 సార్లు శతక భాగస్వామ్యాలు నెలకొల్పడం మరో విశేషం. ఆటగాడిగా తన 164 టెస్టుల్లో 52.31 సగటుతో 13,288 పరుగులు చేసిన ద్రవిడ్, 36 సెంచరీలు, 63 అర్ధ సెంచరీలు సాధించాడు. ఇక, 344 వన్డేలలో 10,889 పరుగులు చేశాడు. ఆటగాడిగా రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కూడా హెడ్ కోచ్‌గా భారత క్రికెట్‌కు సేవలను కొనసాగించాడు. అతని మార్గదర్శకత్వంలోనే భారత అండర్-19 జట్టు 2018లో ప్రపంచకప్ గెలుచుకోగా, సీనియర్ జట్టు 2024లో టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడింది. అంతేగాక 2023లో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్, వన్డే ప్రపంచకప్ ఫైనల్స్‌కు కూడా జట్టును నడిపించాడు. ఇలా ఆటగాడిగా, కోచ్‌గా భారత క్రికెట్‌కు ద్రవిడ్ అందించిన సేవలు చిరస్మరణీయం.



# గతంలో జరిగిన తప్పులకు క్షమించండి

## డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో జానీమాస్టర్



తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుకలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్‌తో తలెత్తిన విభేదాలు మరియు వివాదాల పట్ల జానీ మాస్టర్ బహిరంగంగా క్షమాపణలు కోరారు. గత కాలపు పొరపాట్లను పక్కనపెట్టి మళ్లీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించుకున్నామని, కొంతకాలం అసోసియేషన్‌కు దూరంగా ఉన్నప్పటికీ మళ్లీ అందరితో కలిసి పనిచేసేందుకు వచ్చానని ఆయన స్పష్టం చేశారు. ఇకపై అందరం ఒకే కుటుంబంలా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిర్మాతలు ఇచ్చే పారితోషికాలు డ్యాన్సర్లకు పూర్తిగా అందడం లేదనే తీవ్ర ఆవేదనతోనే గతంలో తాను మాట్లాడాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఇదే అంశంపై మెగాస్టార్ చిరంజీవిని కలిసినప్పుడు, ఆయన ఎంతో సానుకూలంగా స్పందించి సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో తన మాటల ద్వారా ఎవరికైనా మనస్తాపం కలిగి ఉంటే, లేదా తెలిసీ తెలియక ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే పెద్ద మనసుతో క్షమించాలని ఇండస్ట్రీ పెద్దలను జానీ మాస్టర్ కోరారు. తండ్రి కోప్పడినా చివరికి పిల్లలను దగ్గరకు తీసుకున్నట్లే, సినీ పరిశ్రమ పెద్దలు మరియు నిర్మాతల మండలి డ్యాన్సర్ల అసోసియేషన్‌ను కలుపుకొని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# కిమ్స్ ఆసుపత్రిలో ఎన్టీఆర్‌కు విజయవంతంగా సర్జరీ పూర్తి

టాలీవుడ్ అగ్రహీరో జూనియర్ ఎన్టీఆర్‌కు బుధవారం నాడు హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరిగింది. ఆయన భుజానికి వైద్యులు విజయవంతంగా ఆర్థోస్కోపిక్ సర్జరీని నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ప్రస్తుతం ఆయన ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఉన్నారని ఆసుపత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ ద్వారా వెల్లడించాయి. ఇటీవల జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న సమయంలో ఎన్టీఆర్ భుజానికి గాయమైంది. ఆ సమయంలో వైద్యులు ఆయనకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అయితే, గాయం నుంచి వేగంగా, పూర్తిగా కోలుకోవాలంటే శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సిఫార్సు చేయడంతో నేడు ఈ ఆపరేషన్ నిర్వహించారు. ఈ శస్త్రచికిత్స నుంచి ఎన్టీఆర్ పూర్తిగా కోలుకుని, తిరిగి తన వృత్తిపరమైన పనుల్లో నిమగ్నం కావడానికి సుమారు రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని వైద్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డ్రాగన్' చిత్రంలో నటిస్తున్నారు.

# డ్రామా చేయడం సిగ్గుగా అనిపించలేదా?

ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. ఇండస్ట్రీకి వచ్చి దాదాపు రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా.. ఇప్పటికీ స్టార్ హీరోయిన్గా అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది . ఒకవైపు వరుస సినిమాలలో అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిన ఈమె.. మరొకవైపు తమిళనాడు రాజకీయాలలో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటూ వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. ఇక అందులో భాగంగానే తాజాగా ఈమె డ్రామా చేయడం సిగ్గుగా అనిపించలేదా? అంటూ ఇన్స్టా స్టోరీ లో పెట్టిన పోస్ట్ తీవ్ర చర్చకు దారితీసింది. అయితే ఇది ఎవరిని ఉద్దేశించి చేసిందో తెలియదు కానీ.. నెటిజన్స్ మాత్రం దీనిపై సోషల్ మీడియాలో తెగ చర్చించుకుంటున్నారు. విషయంలోకి వెళ్తే.. ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తర్వాత త్రిష రాజకీయాల్లో తరచూ ఏదో ఒక అంశంతో వార్తల్లో నిలుస్తోంది. పైగా కొంతమంది రాజకీయ ప్రముఖులు డైరెక్ట్ గానే త్రిష పేరును ప్రస్తావిస్తూ.. డబుల్ మీనింగ్ డైలాగులతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారుతున్నారు.. సడన్గా త్రిష ఇప్పుడు తన అధికారిక ఇంస్టాగ్రామ్ స్టోరీలో ఒక కొటేషన్ పంచుకుంది. "ఈ వయసులో అనవసరమైన డ్రామాలు చేయడం సిగ్గుచేటు.. వెళ్లి పనిచేసుకొని కొంత డబ్బు సంపాదించండి.. ప్రశాంతంగా జీవించండి". అనే అర్థం వచ్చేలా ఒక పోస్ట్ పెట్టింది. దీంతో అసలు త్రిష ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసింది ? అనే చర్చ మొదలయ్యింది.

# మల్లికా షెరావత్‌పై టామ్ క్రూజ్ క్రష్!

బాలీవుడ్‌లో గ్లామరస్ నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న మల్లికా షెరావత్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. గ్లోబల్ స్టార్ టామ్ క్రూజ్ గురించి అమ్మడు మాట్లాడుతూ ఓ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. హాలీవుడ్ స్టార్ హీరో టామ్ క్రూజ్‌కు తనపై ప్రత్యేకమైన క్రష్ ఉందని సరదాగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ప్రముఖ రియాలిటీ షో -ది ట్రైటర్స్ సీజన్ 2- ప్రమోషన్లలో భాగంగా మల్లికా షెరావత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో అభిషేక్ మల్హాన్, కరణ్ జోహార్ వంటి ప్రముఖులతో కలిసి పాల్గొన్న మల్లిక తన గత హాలీవుడ్ అనుభవాలను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒక అంతర్జాతీయ వేదికపై జరిగిన సమావేశంలో టామ్ క్రూజ్ తనకు ఎదురుపడిన సందర్భాన్ని ఆయన తనతో ప్రవర్తించిన తీరును సరదాగా అందరితో పంచుకున్నారు. అయితే మల్లికా షెరావత్ చేసిన వ్యాఖ్యలను అక్కడున్న తోటి సెలబ్రిటీలు, ప్రేక్షకులు ఎంతో సరదాగా తీసుకున్నారు. హాలీవుడ్‌లోనూ తనదైన చరిష్మాతో అందరినీ ఆకట్టుకున్న మల్లికా.. టామ్ క్రూజ్ లాంటి గ్లోబల్ స్టార్‌తో ముడిపెట్టి చెప్పిన జోక్ షోకు మరింత హైప్‌ను తెచ్చిపెట్టింది. ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ కానున్న ఈ షోపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా తాజా ప్రకటనతో మరింత ఆసక్తి సంతరించుకుంది. ఇక మల్లికా షెరావత్ ప్రొఫెషనల్ లైఫ్ విషయానికి వస్తే.. ప్రస్తుతం డిజిటల్ మాధ్యమంపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. వెండితెరకు కొంతకాలంగా దూరంగా ఉంటున్న అమ్మడు ఓటీటీ వేదికగా వస్తున్న విభిన్నమైన షోలు ..వెబ్ సిరీస్‌ల ద్వారా ప్రేక్షకులను అలరిస్తున్నారు. -ది ట్రైటర్స్ 2- లో మల్లికా షెరావత్ ప్రదర్శించబోయే మైండ్ గేమ్స్, రియాక్షన్స్ షో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు తెలుస్తోంది. కరణ్ జోహార్ హోస్ట్ చేస్తున్న ఈ రియాలిటీ షోలో పలువురు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, ప్రముఖ సినీ నటీనటులు పోటీ పడుతున్నారు. మోసగాళ్లను కనిపెట్టే ఈ సరికొత్త కాన్సెప్ట్ ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని పంచుతుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ షోలో మల్లికా షెరావత్ గ్లామర్ .. ఆమె చేసే కామెంట్లు ప్రత్యేక ఆకర్షణగా మారుతున్నాయని





PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342